
సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 29-8-2017

భూ రికార్డుల వడపోతకు రంగం సిద్ధం

- తేలనున్న 17, 03, 256 ఎకరాల లెక్కలు
- వచ్చేనెల 1 నుంచి రైతు సంఘాల ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- దీని ఆధారంగానే రైతు పెట్టుబడి పథకం



రెవెన్యూ సిబ్బంది ప్రక్షాళన చేయాల్సిన ఫైళ్లు


ఇక పక్కాగా లెక్క

చుంచుపల్లి: భూ వివాదాలకు శాశ్వతంగా తెరదించి, అర్హులైన రైతులకు సాగు పెట్టుబడి పథకాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తొలుత సమగ్ర భూసర్వే నిర్వహించాలని భావించింది. అయితే సాంకేతిక కారణాలతో అది ఏడాది పాటు వాయిదా పడింది. అన్ని రకాల భూములను అతి తక్కువ కాలంలో కొలవడం సాధ్యం కాదని గ్రహించిన సర్కారు.. భూ రికార్డుల వడపోత వైపే మొగ్గు చూపింది. అన్ని రకాల భూముల రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ల విషయంలో అత్యంత పారదర్శకంగా ఉండేలా భూ రికార్డులను పరిశీలించాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఈ పనిని సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు నిర్వహించాలని నిర్ణయించింది. సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించింది. గ్రామ స్థాయి రైతు సమన్వయ కమిటీలో 15 మంది, మండల, జిల్లా స్థాయి కమిటీల్లో 24 మంది సభ్యుల చొప్పున కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ఈ రైతు కమిటీల ఎంపికలో జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ఉంటారని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి స్వయంగా పర్యవేక్షిస్తారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

బినామీలు, అక్రమార్కులు వెలుగులోకి..

గ్రామాన్ని యూనిట్‌గా చేసి వీఆర్‌వో నేతృత్వంలో

మిగతా 2వ పేజీలో▶



చుంచుపల్లి మండలంలోని వ్యవసాయ భూమి..

నో సిగ్నల్స్ !

- ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసేదెప్పుడో?
- అరకొర సిబ్బందితోనే విధులు
- వాహనచోదకుల ఇక్కట్లు



సూపర్‌బజార్ సెంటర్‌లో రోడ్డుపైనే బస్సులు నిలపడంతో వాహనదారుల ఇబ్బందులు

కొత్తగూడెం: జిల్లాల విభజనలో భాగంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంగా మారింది. దీంతో అనేక ప్రభుత్వ కార్యాలయాలు జిల్లా కేంద్రానికి తరలివచ్చాయి. అయితే అన్ని కార్యాలయాలు ఇక్కడే కొలువుదీరుతున్నప్పటికీ పట్టణంలో ఉన్న ట్రాఫిక్ స్టేషన్ మాత్రం అప్‌గ్రేడ్ కాలేదు. రోజురోజుకు ట్రాఫిక్, ప్రమాదాలు పెరుగుతున్నా సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం ఉన్న పోలీస్‌స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు నివేదికలు పంపామని పోలీసు ఉన్నతాధికారులు అంటున్నా పురోగతి మాత్రం లేదు.

జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్..

కొత్తగూడెం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పట్టణంలో ట్రాఫిక్ అనూహ్యంగా పెరిగింది. ఇతర జిల్లాల నుంచి జిల్లాలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లాలన్నా కొత్తగూడెం మీదుగానే రావాలి. దీంతో పాటు ఇరు రాష్ట్రాల నుంచి బస్సులు వచ్చిపోతుంటాయి. జిల్లాలో ఐటీసీ, హెవీవాటర్ ప్లాంట్, కేటీపీఎస్, సింగరేణి వంటి భారీ పరిశ్రమలు ఉండటంతో రవాణా వాహనాలు సైతం

మిగతా 2వ పేజీలో▶

సమస్యలను రేణుకాచౌదరికి వివరిస్తున్న సారపాక ఎస్టీ కాలనీవాసులు



ఫిర్యాదు చేస్తే కొట్టించారు..

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎదుట వాపోయిన బూర్గంపాడు గ్రామస్తులు
- ఐటీసీ పేపర్ బోర్డు వ్యర్థాలతో అనేక రుగ్మతలు, పంటలకు నష్టం
- పర్యావరణాన్ని కాపాడాలని అధికారులకు రేణుకాచౌదరి సూచన

సాక్షి, కొత్తగూడెం: ఐటీసీ పేపర్ బోర్డు కర్మాగారం నుంచి వస్తున్న రసాయనాలు కలిసిన నీరు, వ్యర్థాల వల్ల అనేక రుగ్మతలకు పాల్పడుతున్నామని, పంటలు నష్టపోతున్నామని బూర్గంపాడు, సారపాకకు చెందిన పలువురు రైతులు సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎదుట వాపోయారు. స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం అశ్వాపురం మండలంలోని హెవీవాటర్ ప్లాంట్, బూర్గంపాడు మండలంలోని ఐటీసీ

మిగతా 2వ పేజీలో▶

|| లో మినీ FOCUS

క్రీడాజ్యోతులు

నేడు అంతర్జాతీయ ఆటల దినోత్సవం

-వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

ఫిర్యాదు చేస్తే కొట్టించారు..


పొలంలోకి వస్తున్న వ్యర్థ రసాయనాలను ఐటీసీ అధికారులకు చూపిస్తున్న రేణుకాచౌదరి

▶మొదటి పేజీ తరువాయి
పేపర్‌బోర్డు, పేపర్ బోర్డు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. ఉదయం భద్రాచలం రామాలయాన్ని సందర్శించుకున్న ఎంపీలు.. అక్కడి నుంచి నేరుగా హెవీవాటర్ ప్లాంట్‌కు వచ్చారు. ప్లాంట్ పనితీరు తదితర విషయాలను పరిశీలించిన తర్వాత రేణుకా చౌదరి మాట్లాడుతూ.. సైన్స్, టెక్నాలజీని ఉపయోగించుకుంటూనే ఇందుకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకోవాలని, సాధారణ ప్రజలకు ఉపయోగపడేలా ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రజాఫిర్యాదుల నేపథ్యంలో ఆయా అంశాలను అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. హెవీ వాటర్ ప్లాంట్ పరిశీలన అనంతరం కమిటీ సారపాక ఐటీసీ పేపర్ బోర్డును సందర్శించారు. తరువాత సమీపంలోని గోదావరిలోకి ఐటీసీ కర్మాగారం రసాయనాలు కలిసిన నీటిని విడిచిపెడుతున్న పలు ప్రాంతాలను పరిశీలించారు. ఐటీసీ పక్కనే ఉన్న సారపాక సమీపంలోని ముత్యాలమ్మ నగర్ ఎస్సీకాలనీ, తాళ్లగొమ్మూరు ప్రాంతాలను బృందం సందర్శించగా స్థానికులు ఐటీసీపై అనేక ఫిర్యాదులు చేశారు. ఐటీసీ నుంచి వచ్చే డస్ట్, వాయు కాలుష్యం కారణంగా గొంతు, శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నామని ముత్యాలమ్మనగర్ వాసులు తెలిపారు. బూర్గంపాడు–రెడ్డిపాలెం గ్రామాల మధ్య పొలాలను కమిటీ పరిశీలించింది. ప్రమాదకర రసాయనాలు కలిసిన నీటిని శుద్ధి చేయకుండా ఐటీసీ నేరుగా వదులుతుండడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు తెలిపారు. ఈ విషయమై గతంలో ఫిర్యాదులు చేస్తే ఆడా, మగ తేడా లేకుండా ఐటీసీ అధికారులు పోలీసులతో కొట్టించారని వాపోయారు. దీంతో క్షేత్రస్థాయిలో అంతా బాగుందని చెప్పిన ఐటీసీ అధికారులపై రేణుకాచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని అంశాలతో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

కాలుష్యం బారినుంచి కాపాడాలి

అశ్వాపురం: పరిశ్రమల వల్ల పర్యావరణం, వాతావరణం, నీరు కలుషితానికి సంబంధించి ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై విచారించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రేణుకాచౌదరి అన్నారు. పార్లమెంటరీ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్ స్టాండింగ్ కమిటీ బృందం సోమవారం భారజల కర్మాగారాన్ని సందర్శించింది. అనంతరం కర్మాగారం అడ్మినిస్ట్రేటివ్ భవనంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుకాచౌదరి మాట్లాడుతూ.. కాలుష్యం బారినుంచి ప్రజలను కాపాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారజల ఉత్పత్తిలో విషవాయువు విడుదలైనప్పుడు కర్మాగారం పరిధిలోని గ్రామాల ప్రజల రక్షణకు ఏం చర్యలు చేపడుతున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తాము చేపడుతున్న రక్షణ చర్యలు, భారజల బోర్డు ముంబయి ఆధ్వర్యంలో దేశంలోని వివిధ కర్మాగారాలలో భారజల ఉత్పత్తి, వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను కమిటీ బృందానికి ప్రత్యేకంగా వివరించారు. అనంతరం ప్లాంటులో కాప్టివ్ పవర్‌ప్లాంటు, సోలార్ పవర్‌ప్లాంటు, కామన్ కంట్రోల్ సెంటర్‌ను కమిటీ బృందం పరిశీలించింది. స్టాండింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 400 రిపోర్టులు పార్లమెంటులో ప్రస్తావించామని, తాము ఇచ్చిన నివేదికల్లో కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం పాలసీ రూపంలో అమలు చేస్తోందని వివరించారు. తమ పర్యటనలో సేకరించిన అంశాలను, ప్రజలు, రైతుల సమస్యలు, ఫిర్యాదులను పార్లమెంటుకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు రంగసాయి రామకృష్ణ, ఎస్‌ఆర్.బాలసుబ్రహ్మణ్యం, పంకజ్‌చౌదరి, వందనచవాన్, సుఖరాంసింగ్ యాదవ్, విక్రమ్ హుసేంది, ప్రసన్న ఆచార్య, నంబడేశ్వర్ ప్రసాద్, నాగేంద్రసింగ్, శివాజిపాటిల్, సీపీ నారాయణన్, ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహన్మంతు, భద్రాచలం ఆర్డీఓ శివనారాయణరెడ్డి, భారజల బోర్డు డైరెక్టర్ పార్థివన్, భారజల కర్మాగారం జీఎం జితేంద్ర శ్రీవాత్సవ, డీజీఎంలు అరుణ్‌బోస్, సంజీవ్‌గౌర్, సీఏఓ అంజనీకుమార్, ఏడీఎంఓలు నవీన్‌కుమార్, టీకే.బోస్, సతీష్‌కుమార్, సీఐఎస్ఎఫ్ చీఫ్ కమాండెంట్ మిశ్రా, ఇతర అధికారులు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా అడవుల విధ్వంసం

బూర్గంపాడు: ప్రకృతి వనరులను వినియోగించుకుంటూ పారిశ్రామిక ప్రగతి సాధిస్తున్న పరిశ్రమలు అదేస్థాయిలో కాలుష్య నియంత్రణపైనా దృష్టి పెట్టాలని రేణుకాచౌదరి అన్నారు. సోమవారం ఆమె సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అద్భుతమైన ప్రకృతి వనరులున్న భద్రాద్రి జిల్లాలో విచ్చలవిడిగా మైనింగ్, అడవుల విధ్వంసం సాగుతోందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలుగుతోందన్నారు. ఎరిశ్రమలు విడుదల చేసే వ్యర్థజలాలను రీసైక్లింగ్ చేసి వాటిని ఇరిగేషన్‌కు, ఇతరత్రా అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని ప్రజలకు ఉపాధి కల్పించాలని సూచించారు. స్థానికుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఐటీసీ అధికారులకు సూచించారు.

ఇక పక్కాగా లెక్క

▶మొదటి పేజీ తరువాయి
ఒక రెవెన్యూ అధికారి, సర్వేయర్లు, వ్యవసాయాధికారి, రైతు సంఘం, ప్రజా ప్రతినిధులతో పాటు పలువురు ఉన్నత స్థాయి అధికారులు సైతం ఈ భూ రికార్డుల తనిఖీలో భాగస్వాములు అవుతారు. బినామీ పేర్లతో ఉన్న భూములు, గతంలో భూ ఆక్రమణలకు, కబ్జాలకు పాల్పడిన వాటి వివరాలు సైతం ఈ సమగ్ర రికార్డుల సర్వేతో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పలువురు అక్రమ వ్యాపారులు వణికిపోతున్నారు. ప్రభుత్వం బినామీ భూములపై ఉక్కుపాదం మోపడానికి రంగం సిద్ధం చేసింది. అవసరమైతే వాటిని స్వాధీన పరుచుకోవడానికి సైతం వెనకాడబోమని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారు. భూ రికార్డుల ప్యూరిఫికేషన్ వల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల భూముల లెక్కలు ఇక పక్కాగా తేలిపోనున్నాయి. సన్న, చిన్నకారు రైతులతో పాటు ధనిక రైతుల వద్ద ఎంత భూమి సేద్యం అవుతుందనే వివరాలు కూడా వెలుగులోకి వస్తాయి.

రికార్డుల ప్రక్షాళనకు సన్నద్ధం..

జిల్లాలోని 23 మండలాల పరిధిలో గల 377 రెవెన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ఇప్పటి వరకు అధికారికంగా ఉన్న 17,03,256 ఎకరాల భూముల రికార్డులను పరిగణనలోకి తీసుకొని వాటి వివరాలను పరిశీలిస్తారు. ఇందులో 3, 84, 545 ఎకరాల భూమి రైతులకు పట్టాల రూపంలో ఉంది. ప్రభుత్వ భూమి 4,84,354 ఎకరాలు ఉందని రెవెన్యూ రికార్డులు తెలుపుతున్నాయి. అటవీ భూములు 7,89,854 ఎకరాలు, సీలింగ్ భూములు 42,304 ఎకరాలు ఉన్నాయి. 2, 203 ఎకరాలు భూదాన్ భూములు విస్తరించి ఉన్నాయి. రైతు సమగ్ర సర్వే అధారంగా సేకరించిన వివరాల ప్రకారం జిల్లాలో 4,46,420 ఎకరాల సాగు భూమి ఉంది. మొత్తం 1,27,053 మంది రైతులు కాగా, 1,13,712 మంది సమగ్ర సర్వే పరిధిలోకి వచ్చారు. భూ రికార్డుల ప్రక్షాళనకు 250 మంది రెవెన్యూ సిబ్బంది పని చేయనున్నారు.

గ్రామం యూనిట్‌గా రికార్డుల వడపోత..

గ్రామం యూనిట్‌గా చేపట్టనున్న ఈ ప్రక్రియలో వీఆర్‌వోదే కీలక బాధ్యత. పహాణీ, ఆర్ఓఆర్–1బీ ప్రకారం మ్యాన్యువల్‌లో అప్‌డేట్ చేసేందుకు విస్తీర్ణం, సర్వే నంబర్ల వంటి వివరాలు సేకరిస్తారు. చనిపోయిన పట్టాదారులు, పౌతీ కేసులు, పెండింగ్ ముటేషన్లు, క్షేత్రస్థాయిలో భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ పహణీల్లో పేర్లు తప్పిపోయిన వారు, భూములు అసైన్డ్ చేసినప్పటికీ రైతులు పొజిషన్‌లో లేకపోవడం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ సర్వే ఆధారంగానే వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్న రైతు పెట్టుబడి పథకానికి అర్హులను ఎంపిక చేస్తారు.

రైతు సంఘాల ఏర్పాటుపై ప్రభుత్వ ఆదేశాలున్నాయి


రైతు సంఘాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇచ్చింది. ఈనెల 31న హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు ఇచ్చే అవకాశం ఉంది. అన్ని రకాల రికార్డులను సిద్ధం చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం.

– పి ప్రతాప్, జిల్లా వ్యవసాయాధికారి

ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావాలి


భూ రికార్డుల ప్రక్షాళన విషయంలో ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇచ్చింది. పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు విడుదల కావాలి. జిల్లా వ్యాప్తంగా ఎంత మంది సిబ్బంది సర్వేకు అవసరమనే అంశాలను పరిశీలిస్తున్నాం. వీఆర్‌ఓలు, తహసీల్దార్ల బృందంతో పక్కాగా సర్వే నిర్వహణకు సిద్ధమవుతున్నాం.

– ఎస్:కిరణ్‌కుమార్, డీఆర్‌ఓ

నో సిగ్నల్స్ !


లక్ష్మీదేవిపల్లిలో ఇటీవల భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్

▶మొదటి పేజీ తరువాయి
పెద్ద సంఖ్యలో తిరుగుతుంటాయి. గతంలో కొత్తగూడెం కేవలం మున్సిపాలిటీగా మాత్రమే ఉండేది. కానీ ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలుగా మారడంతో ట్రాఫిక్ భారీగా పెరిగింది. పట్టణంలో ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లు, ఇతర వాహనాలను కలిపి రోజుకు సుమారు 40 వేల వరకు తిరుగుతున్నాయని అధికారుల అంచనా.

అప్పటి సిబ్బందితోనే అరొకర సేవలు..

2010 అక్టోబర్‌లో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో పట్టణ ట్రాఫిక్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అదే చిన్నపాటి భవనంలోనే స్టేషన్‌ను కొనసాగిస్తున్నారు. స్టేషన్‌లో ప్రస్తుతం ఒక ఎస్సై, ఒక ఏఎస్సై, ఆరుగురు హెడ్ కానిస్టేబళ్లు, 22 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్న సమయంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధి ఇటు లక్ష్మీదేవిపల్లి వద్ద ఉన్న ముర్రేడు వాగు, తల్లాడ మార్గం వైపు చుంచుపల్లి శివారు ప్రాంతం వరకు మాత్రమే ఉంది. కానీ జిల్లా కేంద్రంగా మారడం, మరోవైపు అదనంగా మండలాలు ఏర్పడటంతో ట్రాఫిక్ పరిధి పెరిగింది. భద్రాచలం రోడ్డు వైపు ఇల్లెందు క్రాస్ రోడ్డు, పెట్రోల్ బంక్ వద్ద నున్న దాబా హోటళ్ల వరకు, తల్లాడ వైపు వేపలగడ్డ, సుజాతనగర్ వరకు విస్తరించింది. ఆయా ఏరియాలు ట్రాఫిక్ స్టేషన్ పరిధిలోకి రాకున్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో, విపరీతమైన ట్రాఫిక్ పెరిగిపోతున్న నేపథ్యంలో అరకొరగా ఉన్న ఈ సిబ్బందే విధులను నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా ఉన్న ఈ కొద్దిపాటి సిబ్బందిలోనూ సుమారు 5 నుంచి 10 మందికి అధికారులు ఇతరత్రా అదనపు విధులను కేటాయిస్తుండటంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించలేని పరిస్థితి నెలకొంది.

సిగ్నల్ వ్యవస్థకు నోచుకోని వైనం..

పట్టణంలో పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ చౌరస్తా, సూపర్ బజార్ సెంటర్, గణేష్‌టెంపుల్ ప్రాంతాలలో నిత్యం రద్దీ ఉంటుంది. ఇటు పాఠశాలలు, కళాశాలల బస్సులతోపాటు వేలాది ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లతో ప్రయాణం నరకప్రాయంలా మారుతోంది. ఎప్పుడు ఏ రోడ్డు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటోందని పట్టణ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ సౌజన్యంతో కొన్ని సెంటర్లలో సిగ్నల్ వ్యవస్థను నెలకొల్పినప్పటికీ కొన్ని రోజులు మాత్రమే పనిచేసి మూలనపడ్డాయి. ఆ తర్వాత వాటిని పట్టించుకున్న నాథుడే లేడు. ఇటీవల జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వాటికి మరమ్మతులు చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని పోలీసు అధికారులు భావించారు. అయితే అందుకు అధిక వ్యయం అవుతుందని తేలడంతో ఆ ఆలోచనను విరమించుకున్నారు. దీంతో కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలను పంపారు. ట్రాపిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే పెద్ద ఎత్తున నిధులు కావాల్సి ఉండటంతో అధికారుల వద్ద నుంచి అనుమతి రావటానికి ఆలస్యమయ్యే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, ఇతర పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సాయంతో జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

31న జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

కొత్తగూడెం: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 31న జిల్లాలో పర్యటించనున్నారు. ఇల్లెందు మండలంలోని లచ్చగూడెంలో జరిగే హరితహారం కార్యక్రమంతో పాటు దమ్మపేట మండలంలోని అంకంపాలెంలో నియోజకవర్గ స్థాయి సమావేశం, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీని ప్రారంభించనున్నారు.

నాగులవంచలో డెంగీ బెల్స్

- మహిళ మృతి
- విషజ్వరాలతో వణుకుతున్న ప్రజలు
- గ్రామాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ



వైద్యసిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్ఓ కొండల్‌రావు, (ఇన్‌సెట్) డెంగీతో మృతి చెందిన బిల్లకంటి చిలకమ్మ(ఫైల్)

చింతకాని:

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో డెంగీతో బిల్లకంటి చిలకమ్మ (45) అను మహిళ ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పదిరోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్న చిలకమ్మ ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్స పొందుతుంది. జ్వరం అదుపులోకి రాకపోవటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఖమ్మం తీసుకెళ్లారు. ఆరోగ్యం క్షీణించటంతో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మమత ఆసుపత్రికి తీసుకెళ్లమని సూచించారు.

వెంటనే మమత ఆసుపత్రికి తీసుకెళ్లిన కొద్ది గంటల్లోనే ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

భయాందోళనలో ప్రజలు

నెలరోజుల నుంచి గ్రామ ప్రజలు విషజ్వరాలతో బెంబేలెత్తిపోతున్నారు. గ్రామంలో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున సుమారు 400 మంది విషజ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినప్పటికీ జ్వరాలు అదుపులోకి రాకపోవటంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

గ్రామంలో సుమారు 250 మంది జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలను సేకరించి డెంగీ నిర్ధారణ పరీక్షలు జరపగా 26 మందికి డెంగీ పాజిటివ్ వచ్చినట్లు వైద్య అధికారులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ప్లేట్‌లెట్స్ ఎక్కించే యంత్రాన్ని ఏర్పాటు చేసి జిల్లా ప్రధానాసుపత్రి వైద్యసిబ్బందిచే మెరుగైన వైద్యసేవలను అందించి కాపాడాలని జ్వరపీడితులు కోరుతున్నారు.

కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తాం: డీఎంహెచ్ఓ కొండల్‌రావు

డెంగీ జ్వరపీడితులకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను అందివటమే తమ లక్ష్యమని డీఎంహెచ్ఓ కొండల్‌రావు తెలిపారు. నాగులవంచ గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించి వైద్యశిబిరాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ జ్వరానికి మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. టైగర్ దోమ వల్ల డెంగీ జ్వరం సోకుతుందని, టైగర్ దోమలు వృద్ధి చేసే లార్వా వల్లే డెంగీ కేసులు నమోదవుతున్నాయన్నారు. బోనకల్ మండల ఆరోగ్య కేంద్రంలో ప్లేట్‌లెట్స్ లెక్కించే యంత్రం ఉందని, జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలను సేకరించి ప్లేట్‌లెట్స్ లెక్కించేందుకు బోనకల్ పీహెచ్‌సీ పంపించాలని మండల వైద్యాధికారిని ఆదేశించారు. అలాగే జ్వరం అదుపులోకి రాని వారి నుంచి రక్తనమూనాలను సేకరించి డెంగీ నిర్ధారణ కోసం ఖమ్మం ప్రధానాసుపత్రికి పంపించాలని తెలిపారు. జ్వరాలు అదుపులోకి వచ్చేవరకు వైద్యశిబిరాన్ని 24 గంటలు అందుబాటులో ఉంచుతూ వైద్యసేవలను అందించాలని ఆదేశించారు. విషజ్వరాల తీవ్రతపై కలెక్టర్‌కు డీఎంహెచ్ఓ ఫోన్ ద్వారా అదుపునకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో నివాసాల మధ్య ఉన్న పాడుబడిన బావి విషజ్వరాలకు ప్రధాన కారణమని కలెక్టర్‌కు డీఎంహెచ్ఓ చెప్పటంతో తక్షణమే ఆ బావిని పూడ్చించాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.

మాటూరుపేటలో విషజ్వరాలు

- భయాందోళనలో ప్రజలు
- 8 మందికి డెంగీ లక్షణాలు

మధిర: మండలంలోని మాటూరుపేట గ్రామంలో సుమారు 20 మంది విషజ్వరాలతో బాధపడుతున్నారు. వారిలో 8 మందికి డెంగీ లక్షణాలు కనబడుతున్నట్లు తెలిసింది. జ్వరపీడితులు మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మధిర, ఖమ్మంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోయాయని, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స కోసం వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి విషజ్వరాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వైద్య సిబ్బంది పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జ్వరపీడితుల్లో బొల్లెద్దు ప్రసాద్, చిన్నపుల్లయ్య, దేవదానం, బొల్లెద్దు మీరమ్మ, రెంటపల్లి విజయ, కిషోర్, సుంకర భాస్కర్‌రావు, వెంకట్రావమ్మ తదితరులు ఉన్నారు.



జ్వరపీడితురాలు

లారీ ఢీ కొని ఒకరి మృతి

మరొకరి పరిస్థితి విషమం

ములకలపల్లి(అశ్వారావుపేట): లారీ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మధారం గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏన్కూరు మండలం రాజలింగాల గ్రామానికి చెందిన ఇర్పా వెంకన్న (45) పూసుగూడెం గ్రామానికి చెందిన రాజు అనే రైతు వద్ద జీతానికి ఉంటున్నాడు. వెంకన్నతో పాటు వడ్డెరామవరానికి చెందిన మరొక యువకుడు భూక్యా కుమార్ ఇద్దరు ఉదయాన్నే మేకలను మేతకోసం అడవి తోలుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో దమ్మపేట నుంచి ఎదురుగా వస్తున్న లారీ ఇద్దరిని ఢీ కొట్టింది. దీంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందగా, కుమార్‌కు తీవ్రంగా గాయాలై అస్వస్థతకు గురయ్యాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కుమార్‌ను వెంటనే పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరితో పాటుగా ఐదు మేకలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ డ్రైవర్‌ను బెదిరించి దోపిడీ

- రూ.30 వేల నగదు, సెల్‌ఫోన్ దోచుకెళ్లిన దుండగులు
- పెట్రోల్ బంక్‌లో చోరీకి యత్నం

నేలకొండపల్లి(పాలేరు): మండలంలోని తిరుమలాపురం గ్రామం వద్ద ఆగి ఉన్న లారీ డ్రైవర్‌ను బెదిరించి నగదు, సెల్‌ఫోన్, బ్యాగ్‌ను దుండగులు దోచుకెళ్లారు. అంతే కాకుండా అక్కడే ఉన్న పెట్రోల్ బంక్‌లో చోరీకి యత్నించారు. బంక్‌లో సీసీ ఫుటేజీ ఆధారంగా వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలాపురం గ్రామం లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద రోడ్డు అవతల ఖమ్మం నుంచి కోదాడ వెళుతున్న లారీ డ్రైవర్ నిద్ర రావటంతో ఆదివారం తెల్లవారు జామున ఆపి నిద్రకు ఉపక్రమించాడు. 1.30 గంటల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు లారీ వద్దకు వచ్చి డ్రైవర్‌ను లేపారు. కత్తులతో బెదిరించి అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తీసుకెళ్లారు. ఆ బ్యాగ్‌లో రూ.30 వేలు నగదు, సెల్‌ఫోన్, లారీకి సంబంధించిన లైసెన్స్, విలువైన వస్తువులు ఉన్నాయి. అంతటితో ఆగకుండా ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్‌లో చోరీకి యత్నించారు. చోరీకి అనువుగా లేకపోవటంతో బంక్‌లో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలలో పెట్రోల్‌ను, కొంత మెటీరియల్‌ను తీసుకెళ్లారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. బంక్‌లో ఉన్న సీసీ ఫుటేజ్‌ను చూస్తే ముగ్గురు దుండగులను గుర్తించే అవకాశం ఉంది. వరస చోరీలతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఆన్‌లైన్ మోసం

ఖాతాదారుడి బ్యాంక్ నుంచి రూ.లక్ష డ్రా

ఖమ్మంక్రైం: ఆన్‌లైన్ ద్వారా ఓ ఖాతాదారుడు తన ఖాతా నుంచి లక్ష రూపాయలను డ్రాచేసిన వైనంపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసుల కథనం ప్రకారం బుర్హాన్‌పురానికి చెందిన చిన్ని నవీన్‌కుమార్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి కూరగాయల మార్కెట్ వద్ద గల ఏటీఎం నుంచి రూ.5000 డ్రాచేసాడు. సోమవారం ఉదయం లేచి చూసేసరికి తన ఖాతాలో ఉన్న లక్ష రూపాయలు డ్రా అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. 16 సార్లు ఖాతా నుంచి నగదును డ్రా చేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఆన్‌లైన్ మోసాన్ని గుర్తించిన అతను టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంటల్లో పసిబాలుడి మృతి

కరకగూడెం(పినపాక): మండల పరిధిలోని పద్మాపురం పంచాయతీ నీలాద్రిపేట వలస గొత్తికోయ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సోడే మల్లయ్య అనే 7 నెలల పసిబాలుడు మృతిచెందాడు. వలస గొత్తికోయ గ్రామమైన నీలాద్రిపేటలో రాత్రి సమయంలో గ్రామస్తులు వెలుతురు కోసం మంటలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రమాదవశాత్తు ఆ మంటల్లో సోడె మల్లయ్య అనే బాలుడు పడిపోయాడు. వెంటనే బాలున్ని బయటికి తీసి నాటు వైద్యం అందించారు. సోమవారం ఉదయం విషయం తెలిసిన వెంటనే కరకగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించే ప్రయత్నం చేశారు. కానీ, అప్పటికే ఆ పసిబాలుడు మృతిచెందాడు.



బాలుడి మృతదేహం

ఇంజక్షన్ వికటించి మహిళ మృతి?

- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- ఆస్పత్రి వద్ద గ్రామస్తుల ఆందోళన
- మృతురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం



విజయ మృతదేహం, (ఇన్‌సెట్) అనాథలైన చిన్నారులు



వైద్యుడితో వాగ్వాదానికి దిగిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

కారేపల్లి(వైరా): ఇంజక్షన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన కారేపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారేపల్లి మండల పరిధి లోని పోలంపల్లికి చెందిన భూక్యా విజయ (40) వారం రోజులుగా జ్వరం వస్తుండటంతో స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రికి సోమవారం వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న నర్సు వెంకటరమణ బయోట్యాక్స్ అనే ఇంజక్షన్‌ను ఇచ్చింది. దీంతో విజయ ఒక్కసారిగా కుప్పకూలిపోయి 10 నిమిషాల వ్యవధిలోనే కాళ్లు చేతులు కొట్టుకొని మృతి చెందింది. ఆసుపత్రిలోనే రోగులను పరీక్షిస్తున్న ఎంబీబీఎస్ వైద్యుడు సామినేని రాఘవులు అపస్మారక స్థితిలో ఉన్న విజయను పరీక్షించి, చనిపోయినట్లు నిర్ధారించాడు. విషయం తెలుసుకున్న విజయ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని ఇంజక్షన్ వికటించడం వల్లే మృతి చెందిందని, వైద్యుడితో వాగ్వాదానికి దిగి ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.

దిక్కుతోచని స్థితిలో చిన్నారులు...

తల్లి మృతితో చిన్నారులు అనాథలయ్యారు. భర్త భూక్యా లక్ష్మణ్ 6 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి, తల్లి మృతి చెందటంతో ఇద్దరు కుమారులు దిక్కులేని వారయ్యారు. తల్లి మృతదేహం వద్ద దిక్కు తోచని స్థితిలో ఉన్న చిన్నారులను చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.

చిన్నారుల పేరుమీద రూ.2 లక్షల పరిహారం

గ్రామ పెద్దలు వైద్యుడితో చర్చలు జరిపి చిన్నారుల పేరు మీద రూ.2 లక్షలు పరిహారం అందిస్తానని, ప్రస్తుతం దహన ఖర్చుల కింద రూ.20 వేలు అందిస్తానని పేర్కొనడంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై వైద్యుడిని వివరణ కోరగా పేషంట్ విజయ బయోట్యాక్స్ 500 ఎంజీ అనే మందును బయట కొనుగోలు చేసి ఆసుపత్రిలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో ఆమె తనను సంప్రదించకుండా నేరుగా నర్సు వద్దకు వెళ్లింది. నర్సు రూ.10ల కొరకు తెలియకుండా విజయకు ఇంజక్షన్ చేసింది. ఇంజక్షన్ వేసిన తర్వాత ఆమె గుండె కండరాలు పట్టేసి మృతి చెంది ఉండవచ్చు. ఆమె చనిపోయిన విధానం అంతుచిక్కకుండా ఉందన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

[illegible] జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
32.8°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు, రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	5,100	3,050
కందులు	4,380	3,800
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	5,000	2,500
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	5,050	3,000

–ఖమ్మం, వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	133	156

పాడి-పంట

రైతు మిత్ర పురుగులు

పంటలకు మేలుచేసే కీటకాలు అనేకం

వేంసూరు: ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంటలు సాగు చేస్తున్న రైతులు..తమ పైర్లకు మేలు చేసే పురుగులను గుర్తించాలి. పురుగులు కనిపిస్తే చాలు ఇష్టారాజ్యంగా మందులు పిచికారీ చేయడం సరికాదు. అన్ని పురుగులు పైరుకు శత్రువులు కాదని గుర్తించాలి. తెగులు, చీడల గురించి అవగాహన పెంచుకొని, మేలు చేసే పురుగులను కాపాడుకోవాలి.

ఆరుద్ర పురుగు..



ఈ పురుగులు చిన్నగా, ఎరుపురంగులో ఉంటాయి. సుత్తిమెత్తగా ఉండి..మెరిసిపోతూ కనిపిస్తాయి. ఇవి వర్షాలు పడ్డప్పుడు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి. నేలను సారం చేస్తాయి. రైతులు ఇవి కనిపిస్తే ఎంతో శుభం కలిగినట్లు భావిస్తారు. నేలను సారం చేస్తాయి.

కందిరీగలు..



ఇవి మొక్కలో పరపరాగ సంపర్కానికి ఉపయోగపడి ఫలదీకరణం జరిగేలా సహాయపడతాయి. హానికరమైన చిన్న పురుగులు పంటపై పెట్టే గుడ్లను తినేసి, వాటి ఉధృతి తగ్గించడంతో పాటు పంటను రక్షిస్తాయి. బద్దె పురుగులను ఇష్టంగా తింటాయి.

గొల్లభామలు..




ఈ పురుగు ఆకుపచ్చగా ఉంటుంది. ఇది ముందు కాళ్లతో చిన్న పురుగులపై దాడి చేసి అకస్మాత్తుగా తినేస్తుంది. శనగ పచ్చ లద్దె పురుగులను తిని పంటకు మేలు చేస్తుంది.

గ్రాండ్ బీటల్స్..



ఈ పురుగు గోధుమ లేదా నలుపు రంగు కలిగి మెరుస్తూ ఉంటుంది. ఇవిరాళ్ల కింద, దుంగలు, బెరడు, శిథిలాల కింద ఉంటూ రాత్రిపూట చీడ పురుగులు, లద్దె పురుగులు, నల్లిగుడ్లు, సగ్స్, నత్తలను తింటాయి.

తూనీగ..



తూనీగలు తమ కంటె చిన్నగా ఉండే కీటకాలను వేటాడతాయి. ముఖ్యంగా పంటలపై వాలిన ఈగలు, దోమలను తింటాయి.

వాన పాములు..



ఇవి మట్టిని తింటూ విసర్జిస్తాయి. భూమికి బలాన్నిస్తాయి. తోటల మొదళ్లలో వేస్తారు. పాదుల్లో వాన పాములు తిరుగుతుండటంతో మట్టి గట్టిపడకుండా ఉండి నీటిని భూమిలోకి త్వరగా ఇంకిపోయేలా చేస్తాయి.

తుమ్మెదలు..



ఇవి ఎక్కువగా వేసవి ప్రారంభంలో కనిపిస్తాయి. పంటను నష్ట పరిచే చిన్నచిన్న కీటకాలను, నత్తలను తింటాయి.

క్రైసోపా..



ఇవి లేత ఆకుపచ్చ లేదా గోధుమ రంగులో కనిపిస్తాయి. శరీరం కంటే రెక్కలు మూడు రెట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆఫిడ్స్, మిలీబగ్స్, త్రిప్స్‌ను తింటాయి. పూర్తిగా ఎదిగిన లార్వాలైతే రోజుకు వంద కంటే ఎక్కువ కీటకాలను నాశనం చేస్తాయి.

చీమలు..



ఇవి పొలాల్లో తిరుగుతున్న పురుగులను పేనుబంక, పచ్చ దోమగుడ్లను తిని రైతులకు సాయం చేస్తాయి.

సాలె పురుగు..



ఈ పురుగులు పంట మొక్కలో గూళ్లు అల్లుతూ వీటి కంటె చిన్న పురుగులను, దోమలను, నల్లులను, లార్వాలను, రెక్కల పురుగులను తిని పంటను రక్షిస్తాయి.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

కొత్తగూడెం అర్బన్	9949702944
కొత్తగూడెం రూరల్	7032022883
కొత్తగూడెం టౌన్	8008091951
కొత్తగూడెం క్రైం	9177437663
రుద్రంపూర్	9866929851
లక్ష్మీదేవిపల్లి	8886535108
పాల్వంచ	9885250231
పాల్వంచ రూరల్	9908224897

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | ఆగస్టు | 29 | 2017





పాల్వంచ: శాస్త్రీరోడ్‌లోని మండపంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జలగం



కొత్తగూడెంటౌన్: రామవరంలోని నెహ్రూబస్తీలో..



కొత్తగూడెంటౌన్: సూపర్‌బజార్ తాటిపల్లి హోటల్ వద్ద..

ఉండ్రాళ్లయ్యా.. దండాలయ్యా..



కొత్తగూడెంటౌన్: రామవరం మార్కెట్ సెంటర్‌లో దీపాలంకరణ

కొత్తగూడెం, పాల్వంచ, జూలూరుపాడులో నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారానికి నాలుగోరోజు కాగా.. గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళలో మండపాల వద్ద భజనలు, కోలాటాలతో సందడి చేశారు.

-కొత్తగూడెంటౌన్/జూలూరుపాడు/పాల్వంచ



జూలూరుపాడులో..

దసరా ఉత్సవాలపై సమీక్ష

సింగరేణి(కొత్తగూడెం): దసరా వేడుకలకు అన్ని యూనియన్లు సహకరించాలని కొత్తగూడెం ఏరియా ఎస్‌ఓటు జీఎం శాలెంరాజు అన్నారు. సోమవారం ఆయన చాంబర్‌లో పలు యూనియన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో డీవైపీఎం కిరణ్‌బాబు, చందర్, రాజేశ్వరరావు, కూసన వీరభద్రయ్య, జి.రవి, జయరాం, కాలం నాగభూషణం, రంగారాజు తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సెవెన్‌హిల్స్ ఏరియా కూరగాయల మార్కెట్‌లో వర్షం పడితే చాలు నీరు నిలుస్తున్న పరిస్థితి నెలకొంది. దీని వల్ల వ్యాపారులు, వినియోగదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్‌లో నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. –సాగర్, కొత్తగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

టీ మాస్ జిల్లా ప్రథమ మహాసభలకు తరలిరండి

చుంచుపల్లి: ఈ నెల 30న పాల్వంచ పట్టణంలో నిర్వహించే టీ మాస్ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని టీ మాస్ జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సైకిలాబ్ బాబు,నందిపాటి మనోహర్ పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలి

కొత్తగూడెంఅర్బన్: గిరిజన విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని లంబాడీ విద్యార్థి సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలోత్ సురేందర్, గాంధీ, మోహన్, కుమార్, కోటి పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆవు మృతి

కొత్తగూడెంక్రైం: చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారిపై సోమవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని ధర్మసోత్ రాములు అనే రైతుకు చెందిన పాడి ఆవు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చుంచుపల్లి మండలంలోని ధర్మసోత్ రాములుకు చెందిన పాడి ఆవు ఆదివారం రాత్రి ఇంటి నుంచి తాడు తెంచుకుని రోడ్డుపైకి రావడంతో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతిచెందింది. దీని విలువ దాదాపు రూ.30 వేల విలువ ఉంటుందని బాధితులు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెంఅర్బన్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రూపొందించిన మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారావు మాట్లాడుతూ.. ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని 9 నెలల నుంచి 15 సంవత్సరాల వారికి టీకా వేయిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొత్తగూడెంరూరల్: కేజీబీవీలోని సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బానోతు రాందాసు మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు, సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు వి.కృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, కిషోర్‌సింగ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆర్.రామకృష్ణరాజు ఉన్నారు.

న్యూస్‌బాక్స్

బషీర్‌బాగ్ అమరులకు నివాళి

చుంచుపల్లి: విద్యుత్ ధరల పెంపుదలను నిరసిస్తూ 2000 సంవత్సరంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అమరులైన బషీర్‌బాగ్ అమర వీరులకు సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సోమవారం స్థానిక మంచికంటి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా రమేష్,జునుమాల నగేష్, తాటిపర్తి అనిల్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలి

కొత్తగూడెంఅర్బన్: 1 నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని శ్రీరాగా పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ మల్లారపు వరప్రసాద్, కవితలు తెలిపారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శ్రీరాగా పాఠశాలల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

అబ్జల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

కొత్తగూడెంక్రైం: చుంచుపల్లి మండలం పెనగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎస్‌కె. అబ్జల్ మృతి చెందగా.. సోమవారం మృతదేహాన్ని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. అబ్జల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో వనమా రాఘవ, జెడ్పీటీసీ గిడ్డ పరంజ్యోతిరావు, రజాక్, ఎస్‌కె. అన్వర్‌పాషా, బత్తుల వీరయ్య, ఎంపీటీసీ కట్టా నర్సింహారావు, పాల్గొన్నారు.

రామయ్యకు వైభవంగా ముత్తంగి సేవ





పాల్గొన్న భక్తులు (ఇన్‌సెట్) స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: శ్రీసీతారామచంద్రస్వామి వారికి ముత్తంగి సేవను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలు పొదిగిన ప్రత్యేక వస్త్రాలను శ్రీ సీతారాముల వారికి ధరింప జేశారు. ప్రత్యేక వస్త్రధారణలో సీతారాములు శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నిత్య కల్యాణం నిర్వహించారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి నది నుంచి అర్చకులు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ తీసుకొచ్చిన పుణ్య జలాలతో భద్రునిగుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకీపై మేళతాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులు చేసిన స్వామివారికి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధారణ గావించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. అనంతరం మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రామయ్యకు నిత్యకల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయాన్ని దర్శించుకున్న
పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ



రామాలయంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు

భద్రాచలం: శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలోని ఎంపీల బృందం సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈఓ ప్రభాకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గర్భగుడిలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మవారు, అభయాంజనేయస్వామి వారి ఆలయాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారికి అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదే విధంగా స్వామివారి ప్రసాదాలను అందజేశారు. స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి వ్యక్తిగత కారణాలతో ఆలయాన్ని దర్శించుకోలేక పోయారు.

రామయ్యను
దర్శించుకున్న ఐఏఎస్ అధికారి బింద్రా



రామాలయంలో ఐఏఎస్ అధికారి బింద్రా

భద్రాచలం: శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఢిల్లీకి చెందిన ఐఏఎస్ అధికారి జేఎస్ బింద్రా సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయాధికారులు ఆలయ మర్యాదల మేరకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

అన్నపురెడ్డిపల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఇంటర్మీడియట్ జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ఆండ్రూస్



ఆండ్రూస్‌ను సన్మానిస్తున్న కళాశాల నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్నపురెడ్డిపల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని ఇంటర్మీడియట్ జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ధర్మవరపు ఆండ్రూస్ వెల్లడించారు. సత్తుపల్లిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల రికార్డులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఐఈఓగా నాలుగు సంవత్సరాలు, ఆర్ఐఓగా రెండు సంవత్సరాల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించానన్నారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న డీఐఈఓ ఆండ్రూస్‌ను కళాశాలల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు జి.వి.లింగారెడ్డి, పాలా ప్రవీణ్‌రెడ్డి, సత్యనారాయణ, ఎం.మహేంద్రారెడ్డి, ఎన్ఎస్‌హెచ్ రామానుజాచార్యులు, జి.వీరారెడ్డి, శేషుబాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలివ్వాలి



రుణాలపై సమీక్షిస్తున్న జేసీ రాంకిషన్

జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్

కొత్తగూడెంరూరల్: జిల్లాలో అర్హులైన నిరుపేద ఎస్సీ లబ్ధిదారులందరికీ రుణా లు మంజూరు చేయాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్సీ లబ్ధిదారుల రుణాల మంజూరు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జిల్లాలో 18 శాతం ఎస్సీలు ఉన్నారని, 1/70 పేరుతో నిరుపేదలకు రుణాల మంజూరు నిలిపివేయడం తగదన్నారు. విత్తనాలు, వ్యక్తిగత రుణా లు వంటివి ఇవ్వాలన్నారు. ఎంత ఖర్చు చేయగలిగితే, ఎంతగా లబ్ధి చేకూర్చగలిగితే అంతకంటే అధికంగా జిల్లాకు రుణాల పేరుతో నిధులు రాబట్టుకోగలుగుతామన్నారు. జిల్లాలో భూమి ఉన్నా 1/70యాక్టు వల్ల ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. లబ్ధిదారునికి ఏదో ఒకఆధారాన్ని ఆసరా చేసుకుని రుణాలు మంజూరు చేయాలన్నారు. సమీక్షలో ఎస్సీ అభివృద్ధి అధికారి మహేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జగత్‌కుమార్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ దయానందస్వామి, డీఐసీ అధికారి అజయ్‌కుమార్, ఉద్యానశాఖాధికారి మరియన్న, వ్యవసాయ శాఖాధికారి ప్రసాద్, మార్కెటింగ్ శాఖాధికారి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

సూపర్‌బజార్ (కొత్తగూడెం): వేతనాలను పెంచాలని, క్రమబద్ధీకరణతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న టోకెన్ సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సోమవారం ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచడంతోపాటు క్రమబద్ధీకరిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంతవరకు చేయలేదన్నారు. పీఎఫ్ లెక్కల్లో అక్రమాలు చోటుచేసుకుని కార్మికుల సొమ్మును దిగమింగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. చాలా మున్సిపాలిటీల్లో నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా కార్మికులతో ఊడిగం చేయించుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు గెద్దాడి నగేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి పిట్టల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ఉద్యమంలో బీసీలు ముఖ్య భూమిక పోషించారని, కానీ వారికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆరోపించారు. సోమవారం డీఆర్‌ఓ ఎస్.కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ అభివృద్ధికోసం మంజూరు చేసిన రుణాలను సకాలంలో అందేలా చూడాలన్నారు.

2015–16 సంవత్సరానికి గానూ నిధులు విడుదల కాలేదని.. 2016–17, 2017–18 ఆర్థిక సంవత్సరాలకు గాను ఇంత వరకు ప్రణాళిక విడుదల చేయలేదన్నారు. ఇది ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పడాల భాస్కర్, వెలిశెట్టి రామరావు, మేరుగు రవీందర్, కొండి ప్రభాకర్, యేర్రా కామేష్, వంగా రవిశంకర్, బంటు నరేందర్, సందీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పనికితగ్గ వేతనానికి ఉద్యమిద్దాం

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ

సూపర్‌బజార్ (కొత్తగూడెం): సుప్రీంకోర్టు సూచన మేరకు పనికితగ్గ వేతనం సాధించడానికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యమబాట పట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ కోరారు. సింగరేణి బంగ్లోస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపరితల విభాగా లను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించి సింగరేణి యాజమాన్యం చేతులు దులుపుకుంటోందన్నారు. 10వ వేజ్‌బోర్డు సమావేశాల్లో అంగీకరించిన విధంగా పెరిగిన వేతనాలను, 8 నెలల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు సంస్థ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఉత్పత్తిని స్తంభింపచేయడానికైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పిట్టల రాంచందర్, రాజు, వెంకటేశ్వర్లు, రంజిత్, సమ్మయ్య, సరోజ, లక్ష్మి, రోజ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల కళాశాల

హాస్టల్ ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



మాట్లాడుతున్న ఏటీడీఓ ఎస్.సత్యనారాయణ

జూలూరుపాడు: గిరిజన బాలిక కళాశాల, హాస్టల్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇల్లెందు సబ్‌డివిజన్ సహాయ గిరిజన అభివృద్ధి అధికారి(ఏటీడీఓ) ఎస్.సత్యనారాయణ అన్నా రు. సోమవారం పడమటనర్సాపురం గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల(ఏజీహెచ్‌ఎస్)లో గిరిజన కళాశాల బాలికల వసతి గృహా న్ని తాత్కాలికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కోర్సుల్లో చదివే గిరిజన బాలికల కోసం గిరిజన కళాశాల బాలి కల వసతి గృహాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుకునే గిరిజన బాలికలు కూడా హాస్టల్ చేరవచ్చన్నారు. వసతిగృహం నిర్మాణ దశలో ఉండటంతో స్థానిక ఏజీహెచ్‌ఎస్‌లో ప్రారంభిం చడం జరిగిందన్నారు. హాస్టల్ ప్రవేశాల కోసం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్టల్ ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు అంటూ ఏమీ లేదన్నారు. బాలికలకు ప్రతినెల మెస్‌చార్జ్‌ల కింద రూ.1500లు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీహెచ్‌ఎస్ హెచ్‌ఎం డి.వీరమ్మ, ఉపాధ్యాయులు జయపాల్, వెంకటేశ్వర్లు, అర్జున్, కిషన్, సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

1న సదరమ్ క్యాంపు

కొత్తగూడెంఅర్బన్: భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జిల్లాలోని వికలాంగుల కోసం సదరమ్ క్యాంపును సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి జగత్ కుమార్‌రెడ్డి తెలిపారు.

సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

గిరిజనుల అభివృద్ధికి సహకరించాలి

ఆలిండియా పంచాయతీ పరిషత్ సభ్యుడు విజయ్‌వర్మ

భద్రాచలం: భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు కేటాయించేలా పార్లమెంట్ సభ్యులు సహకరించాలని ఆలిండియా పంచాయతీ పరిషత్ సభ్యులు పాకాల విజయ్‌వర్మ అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో పర్యటించేందుకు వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం ఐటీసీలో బస చేయగా.. వారిని పాకాల విజయ్‌వర్మ కలసి ఈ ప్రాంత గిరిజనుల సమస్యలపై విన్నవించారు. రాష్ట్ర విభజనతో భద్రాచలం డివిజన్‌కు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీన్ని అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయింపులు చేసేలా చూడాలని వారికి విన్నవించారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన స్థితిగతులపై అధ్యయనం చేసి, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా కేంద్ర ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రాంతంలో నేటికీ అనేక గిరిజన గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ రేణుకాచౌదరితోపాటు, ఎంపీలకు ఆయన అందజేశారు.

మైనార్టీ గురుకులాన్ని భద్రాచలంలోనే కొనసాగించాలి

భద్రాచలం: భద్రాచలంలోనే మైనార్టీ గురుకులం ఏర్పాటు చేయాలని ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్‌కె. ఖాదీర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీ గురుకులాన్ని భద్రాచలం నుంచి వేరే ప్రాంతానికి తరలించేందుకు చేసే ప్రయత్నాలను అధికారులు వెంటనే విరమించుకోవాలన్నారు. భద్రాచలంలోనే మైనార్టీ గురుకులం నిర్వహిస్తారని భావించి ఇప్పటికే 70మంది వరకూ పిల్లలు ఇక్కడ జాయిన్ అయ్యారన్నారు. కానీ అధి కారుల చర్యలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందన్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకులానికి భవన సదుపాయం సరిగా లేదనే సాకు చూ పించడం సరికాదన్నారు. సమావేశంలో మైనార్టీ సంఘం నా యకులు అలాం, మస్తాన్, జావీద్, పాషా, వలీ, అక్బర్, ఇబ్రహీం పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ జిల్లా కమిటీ ఎన్నిక

సూపర్‌బజార్ (కొత్తగూడెం): సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా కమిటీని స్థానిక శేషగిరి భవన్‌లో సోమవారం జరిగిన జిల్లాకౌన్సిల్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జంగం మోహన్‌రావు (మణుగూరు), కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పేరాల శ్రీనివాసరావు (బూర్గంపాడు), ఉపాధ్యక్షులుగా పండాఆనంద్ (భద్రాచలం), సదరం సమ్మయ్య (ఇల్లెందు), చింతల కనకయ్య, పోగుల కోటేశ్వరరావు, దారా శ్రీను, కొచ్చర్ల జోసఫ్ (కొత్తగూడెం), ప్రధాన కార్యదర్శిగా బందెల నర్సయ్య (కొత్తగూడెం), సహాయ కార్యదర్శులుగా ములకలపల్లి శ్రీను (భద్రాచలం), ఇస్రాం శ్రీనివాసరావు (బూర్గంపాడు), కోలమూరి శ్రీనివాస్, చిలకారావు (అశ్వారావుపేట), మేకల రాంబాబు (పాల్వంచ), మాటేటి గోపాల్ (కొత్తగూడెం), ప్రచార కార్యదర్శిగా కంచర్ల జమలయ్య (కొత్తగూడెం), కోశాధికారిగా మాతంగి లింగయ్య (కొత్తగూడెం)లతోపాటు మహిళా కన్వీనర్‌గా మేధిని లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా రత్నకుమారి, మరియమ్మ, ధనలక్ష్మిలను ఎన్నుకున్నారు.

తెలుగు భాష మధురమైన అమృతభాండం. మాట్లాడేందుకు ఎంతో సరళంగా ఉంటుంది. 2008లో కేంద్ర ప్రభుత్వం మన భాషకు ప్రాచీన హోదా కల్పించింది. ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు 15వ స్థానంలో ఉండగా, దేశంలో మూడో స్థానంలో ఉంది. తెలుగు భాషకు మూలం సంస్కృతం. మన భాష దాదాపు 70 శాతం వరకు సంస్కృతాన్ని పోలి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 74 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

❖ అమృత భాండం...అచ్చ తెలుగు..! ❖ మన భాషను కాపాడుకుందాం
❖ నేడు తెలుగు భాషా దినోత్సవం

మాతృభాష మాధుర్యమెంతో

తేనెలొలికేభాష...
తెలుగు..!
అమ్మదనం నిండిన
కమ్మనైనభాష...
తెలుగు..!
యాబది ఆరు అక్షరాల
రత్నమాల...తెలుగు...!
ఏదేశమేగినా
నీ ఆత్మబంధువు.....
తెలుగే..!!

అమ్మ–నాన్న, పెద్దమ్మ–పెద నాన్న, అమ్మమ్మ–తాతయ్య.. అచ్చ తెలుగు పిలుపులు.. ఆత్మీయత, అనురాగాలకు ప్రతీకలు. మరే భాషలోనూ ఆ మాధుర్యం దొరకదు. అందుకే మనం అచ్చ తెలుగులోనే మాట్లాడుదాం.మన పిల్లల్ని మాట్లాడిద్దాం.

తెలుగు భాష చిహ్నాలు





తెలుగు భాషను కాపాడుకుందాం

అన్ని భాషల కంటే తియ్యనైనది తెలుగు భాష. కానీ మన భాషను నిర్లక్ష్యం చేస్తున్నాం. ఇప్పటికైనా మాతృ భాషను పరిరక్షించుకునేందుకు సంసిద్ధులవుదాం. ఇంగ్లిష్ భాష మోజులో మన భాషను మరిపోయి విష సంస్కృతికి తెర లేపుతున్నాం. తెలుగు భాషలోని కమ్మదనాన్ని తరతరాలకు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

–ఎస్. చంద్రమోహనాచారి, తెలుగు భాషా పండితులు

మమకారం చూపాలి

పుట్టుకతో వచ్చిన తెల... భాష. భావ వ్యక్తీక... ఎంతైనా అవసరం. మాట్లాడే మనందరం తెలు... కారం పెంచుకోవాలి. ఇంట్లో... లు పిల్లలకు తెలుగు విశి... రించాలి. తెలుగు భాష వ... లకు తెలియజెప్పాలి. తె... మమకారం పెంచాలి.

–బి.రాజు, ఉపాధ్యాయుడు



చుంచుపల్లి: క్రీస్తు పూర్వ ఐతరేయ బ్రాహ్మణంలో జాతి పరంగా ఈ తెలుగును ఉపయోగించారు. తెలుగును మొదట తెనుగుగా పిలిచేవారు. అది తర్వాత రూపాంతరం చెంది తెలుగుగా మారింది. ఆంధ్రదేశంలో క్రీస్తుపూర్వం 7వ శతాబ్దం నుంచే అచ్చ తెలుగు గ్రంథాలు అందుబాటులోకి వచ్చాయి. నన్నయ్య కాలం నుంచి తెలుగులో ఇంకా ఎక్కువ రచనలు వచ్చాయి. తెలుగు భాష శాతవాహనుల కాలంలో, ఇక్ష్వాకుల కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిందని చెపుతారు.

ప్రమాదపుటంచుల్లో తెలుగు భాష

ప్రపంచంలో లిపి ఉన్న భాషలు దాదాపు 700 వరకు ఉన్నాయి. అందులో 300 వరకు మాతృభాషలు కనుమరుగయ్యాయి. ఇంకా 200 భాషలు ప్రమాదపుటంచుల్లో ఉన్నాయి. అందులో మన తెలుగు భాష కూడా ఉంది. ఈ తరుణంలో మనం మన భాషను నిర్లక్ష్యం చేస్తే భాషను దూరం చేసుకుని భాష ద్రోహులుగా మిగిలిపోతాం. అందుకే మనమందరం తెలుగులోనే మాట్లాడుదాం. తెలుగును కాపాడుకుందాం. మన ముందు తరాలవారికి తెలుగు గురించి తెలియపరుద్దాం.

పిల్లలోల్ ఆసక్తి పెంపొందించాలి

ప్రస్తుతం పదోతరగతి ఇంగ్లిష్ మీడియం పి... వాక్యం కూడా తెలుగులో తప్పులు లేకుండా రా... మనం మన పిల్లలను మమ్మీ–డాడీ అనే సంస... –నాన్న అనే సంప్రదాయాల వైపునకు మరల్చ... త్యాన్ని చదవాలి. పిల్లలతో చదివించాలి.

తెలుగు సాహిత్యంలో 'సిద్దారం' సుగంధా...



వేమన, దాశరథి శతావధాన అవార్డులు అందుకుంటున్న చిన్నారులు




ప్రశంస పత్రాలతో చిలకా రాహుల్, జి. యామినిశ్రీ

సత్తుపల్లిరూరల్: కథ, కవిత, గేయం, పద్యం, నవల.. ఇలా తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. పద్య సాహిత్యంలో శతక సాహిత్యం ఒక భాగం. శతక పద్యాలను కంఠస్థం చేస్తే పిల్లలో జ్ఞాపక శక్తి పెరుగుతుంది. రాయగా వ్రాయగా లేఖనంలో తప్పులు సవరించుకుంటారు. విద్యార్థులకు చక్కని దస్తూరి అలవడుతుంది. శతక పద్యాలు నేర్చుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాలున్నాయి. సత్తుపల్లి మండలంలోని సిద్దారం యూపీఎస్ విద్యార్థులు ఐదేళ్లుగా మాతృభాషకు వన్నెలద్దుతున్నారు. అవధాన ప్రక్రియలు నిర్వహిస్తూ ఆరుసార్లు రికార్డులు సృష్టించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యారు.

- తోటకూర భవాని, తోటకూర విజయలక్ష్మి దాశరథి శతకాన్ని సంపూర్ణంగా నేర్చుకున్నారు. 100 మంది విద్యార్థులు పృచ్ఛకులుగా ఉన్నారు.
- గోళ్లమూడి నాగవంశీ, చింతకాయల శ్రీలత వేమన శతకంలోని 100 పద్యాలు కంఠస్థం చేశారు. 100 మంది విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ పద్యధారణ శతావధానాన్ని నిర్వహించి రికార్డు సాధించారు.
- చిలకా రాహుల్ వేమన శతకంలో 100 పద్యాలు కంఠస్థం చేసి 8 నిమిషాల్లో అప్పగించారు. అప్పటి వరకు ఉన్న 12 నిమిషాల రికార్డును అధిగమించి తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు.
- గోళ్లమూడి నాగవంశి వేమన శతకం, సుమతి శతకం, కృష్ణశతకం, దాశరథి శతకం, కుసుమశతకం.. ఐదు శతకాలలో 505 పద్యాలు ధారణ చేసి వరుసగా అప్పగించాడు. పద్య పఠనంలో ఇది ఒక రికార్డు.
- చింతకాలయ శ్రీలత తాత చెప్పిన కథలు పుస్తకంలోని 50 కథలు, 50 పద్యాలు కంఠస్థం చేసి 8 మంది పృచ్ఛకులతో పద్య కథావధానం చేసింది. ఇదొక నూతన ప్రక్రియ.



వేమన శతక పఠనం అవార్డుతో యామినిశ్రీ

మాతృభాషకు చిన్నారుల ...



మాతృభాషల్లో ఈ సిద్దారం యూపీఎస్ చిన్నారులు ఎంతో ప్రతిభ చూపుతున్నారు. శతక పద్యాలతో ఆరుసార్లు తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించడమంటే మామూలు విషయం కాదు.

–బి.రాములు, ...

పఠన లేఖన నైపుణ్యాలు సా...



శతక పద్యాలు చదవడం, రాయడం ద్వారా మాతృ భాషలో వీరు చక్కని పఠన, లేఖన నైపుణ్యాలు సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన సిద్దారం యూపీఎస్ హెచ్ఎం బి.మధుసూదన్‌రాజు, మాదిరాజు మాలతి, పాఠశాల ఉపాధ్యా... నీయులు.

–ఎన్.రాజేశ్వరరావు, కాంప్లెక్స్ హె...

- గద్దల యామినిశ్రీ వేమన శతకంలో... కంఠస్థం చేసింది. చివరి పద్యం చివరి... భించి మొదటి పద్యం మొదటి వాక్య... నుంచి చివరి వరకు 400 వాక్యాలు అప్ప... వయసుగల యామినిశ్రీ పద్య పఠ... రికార్డు సాధించింది. పలువురి భా... ప్రశంసలు పొందింది.

క్రీడాజ్యోతులు

నేడు అంతర్జాతీయ ఆటల దినోత్సవం

క్రీడాకారులు ఉమ్మడి జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలు దాటిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకాలు సాధిస్తున్నారు. బ్యాడ్మింటన్, సిమ్మింగ్, బాక్సింగ్, కరాటే పోటీ ఏదైనా.. సత్తా చాటుతున్నారు. ప్రథములుగా నిలుస్తున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల నుంచి దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతున్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఫణీంద్ర ప్రతిభ



మధిర: మధిర పట్టణానికి చెందిన ఫణీంద్ర అండర్–14, అండర్–16 విభాగాల్లో అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాడు. 2012–13లో అండర్–14 విభాగంలో కరీంనగర్‌లో జరిగిన 100మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు. వరంగల్‌లో జరిగిన షాట్‌పుట్ విభాగంలో బంగారుపతకం కైవశం చేసుకున్నాడు. మధిరలో జరిగిన మొట్టమొదటి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో క్రీడల విభాగంలో ప్రభుత్వం నుంచి రూ.10,116 నగదు ప్రోత్సాహకం, ప్రశంసపత్రం అందుకున్నాడు.


సాధించిన గోల్డ్ మెడల్స్‌తో హనుమంతరావు

పరుగుల వీరుడు.. హనుమంతుడు

కొత్తగూడెంటౌన్: పరుగుపందెం పోటీలు ఎక్కడ నిర్వహిస్తే అక్కడ హనుమంతుడుంటాడు. పతకం పట్టుకెళ్తాడు. రుద్రంపూర్(కొత్తగూడెం)కు చెందిన బి హనుమంతరావు 13సార్లు జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించాడు. పలువురి ప్రశంసలు పొందాడు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో ఓఎస్‌డీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అంతర్జాతీయస్థాయిలో పతకం సాధించడమే తన లక్ష్యమని పేర్కొంటున్నాడు. 2002, 2003, 2005, 2006, 2017 సంవత్సరాల్లో అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. 2005లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్–19 విభాగంలో పుణేలో జరిగిన 4,400 మీటర్ల పరుగు పందెంలో 2వ స్థానంలో నిలిచాడు.

స్విమ్మింగ్ ధనుష్


పుణేలో జరిగిన ఈత పోటీల్లో పాల్గొన్న ధనుష్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ముదిగొండ మండలం మాధారం గ్రామానికి చెందిన మోర్తాల ధనుష్‌రెడ్డి ఈత పోటీల్లో జాతీయస్థాయిలో జిల్లా ఖ్యాతి చాటుతున్నాడు. రెండు నెలల క్రితం ఖమ్మంలో నిర్వహించిన ఈత పోటీల్లో పాలేరు నుంచి ఖమ్మం వరకు 45 కిలో మీటర్లు ఏడున్నర గంటల్లోనే చేరుకుని ఆసియా ఖండంలోనే ప్రథముడిగా నిలిచాడు. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో జరిగిన 100మీటర్ల ఫ్రీస్టైల్ నెగ్గి మరో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. గతంలో జూనియర్, సబ్‌జూనియర్ పోటీల్లో 200 మీటర్లు, 50మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. ఈఏడాది వచ్చే సెప్టెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ప్రస్తుతం ధనుష్ హైదరాబాద్‌లోని ఓ ప్రవేట్ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు.

'స్వర్ణ' గిరిపుత్రుడు.. శివప్రసాదరాజు


పతకాలతో శివప్రసాదరాజు

మణుగూరురూరల్: మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన గిరిపుత్రుడు జె. శివప్రసాదరాజు స్థానికంగా ఒక దుకాణంలో పనిచేస్తూ జాతీయస్థాయిలో స్వర్ణం సాధించాడు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పోల్ వాల్ట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కానీ అక్కడకు వెళ్లే ఆర్థిక స్థోమత లేక అంతర్జాతీయస్థాయిలో తన ప్రతిభ చాటుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నాడు. జాతీయస్థాయిలో ప్రతిభ చాటేందుకు స్థానిక ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సహకరించిందని తెలిపాడు.

స్వర్ణపతక ధారి సుధాకర్..


సీహెచ్ సుధాకర్

పరుగుపందెంలో 11 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య పతకాలు

ఖమ్మంస్పోర్ట్స్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం వడ్డేగూడేనికి చెందిన సీహెచ్ సుధాకర్ పరుగు పందెంలో 19 పతకాలు సాధించాడు. 11 స్వర్ణ పతకాలు, 4 రజత, 4 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. సుధాకర్ డిగ్రీ ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో పూర్తి చేశాడు. ఇప్పటివరకు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించగా దాదాపు 40 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి 19 పతకాలు తీసుకొచ్చాడు. 2016లో కోయంబత్తూర్‌లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రంనుంచి ప్రాతినిధ్యం వహించిన సీహెచ్. సుధాకర్ అండర్–20విభాగంలో 100 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం, 4''100 రిలేలో కాంస్య పతకం దక్కించుకున్నాడు. తమిళనాడురాష్ట్రం కోయబత్తురులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాపియన్‌షిప్‌లో 100 మీటర్లు పరుగులో స్వర్ణ పతకం దక్కించుకొవడమే కాకుండా ఉత్తమ టైమింగ్ చేయడం విశేషం. 2017లో జూలైలో భువనేశ్వర్‌లో జరిగిన ఆసియాన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి 4''100 రిలేలో పాల్గొన్నాడు. 2013 నుంచి సుధాకర్ విజయప్రస్థానంలో పతకాల పరంపర కొనసాగుతూనే ఉంది.

బ్యాడ్మింటన్ ఆణిముత్యం పవన్‌కృష్ణ

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి పవన్‌కృష్ణ బ్యాడ్మింటన్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడు. అండర్–15, 17 కేటగిరీల్లో ఎన్నో మైలురాళ్లు దాటాడు. 2016లో బిహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. 2016 డిసెంబర్‌లో కర్నాటక రాష్ట్రం ఉడిపిలో జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. 2015లో జమ్ము కాశ్మీర్‌లో జరిగిన జాతీస్థాయి పాఠశాలల అండర్–14 విభాగంలో సింగిల్స్‌లో స్వర్ణ పతకం సాధించాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న టి. పవన్‌కృష్ణ హైదరాబాద్‌లోని గోపిచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. తన తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఈస్థాయికి ఎదిగినట్లు పవన్‌కృష్ణ తెలిపారు.




టి.పవన్‌కృష్ణ

గుర్తింపుపై గురి

రంగంలోకి రాజకీయ పార్టీలు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ఎన్నికలపై రాజకీయ పార్టీలు గురిపెట్టాయి. అక్టోబర్ 5న ఎన్నికల జరిపేందుకు కార్మిక మంత్రిత్వ శాఖ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. టీఆర్‌ఎస్, కాంగ్రెస్, వామ పక్షాలు, టీడీపీ పార్టీల నాయకులు ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా, సింగరేణి పరిశ్రమలో సైతం టీఆర్‌ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా కొనసాగుతోంది. 2012లో సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమం తుది దశకు చేరుకోవటం, తెలంగాణ సెంటిమెంట్ కలసి రావటంతో కార్మిక వర్గం ప్రాంతీయ సంఘమైన టీబీజీకేఎస్‌కు పట్టం కట్టారు. తదనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ వాదం తోడు కావటం, ఆరు జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి గనులలో పని చేస్తున్న 60 వేలకు పైగా కార్మిక కుటుంబాలు టీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపాయి. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలు ఉన్నాయి. వాటి పరిధిలో నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాలున్నాయి. అందులో పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీ నుంచి గెలిచి టీఆర్‌ఎస్‌లో చేరారు. దీంతో సింగరేణి గనుల ప్రాంతాల్లో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది ఉన్నారు. సత్తుపల్లి నుంచి మాత్రం టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. టీఆర్‌ఎస్ గత ఆదివారం హైదరాబాద్‌లో సమావేశమై ఎంపీలకు ఏరియాల వారీగా బాధ్యతలు అప్పగించింది. 18న హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి బలరాం నాయక్ తదితరులు సింగరేణిలో భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.



ఎన్నికల రీజియన్ కో ఆర్డినేటర్ల ఎంపిక

సింగరేణి(కొత్తగూడెం): అక్టోబర్ 5 సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం రీజియన్ కో ఆర్డినేటర్లను ఎంపిక చేసింది. కొత్తగూడెం రీజియన్ కో ఆర్డినేటర్‌గా కేవీ రమణమూర్తిని, రామగుండం రీజియన్ కో ఆర్డినేటర్‌గా విజయ్‌పాల్‌రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ కో ఆర్డినేటర్‌గా రాఘవులును ఎంపిక చేసినట్లు డైరెక్టర్(పా, ఫైనాన్స్) జె పవిత్రన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సంస్థ వ్యాప్తంగా 11 ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం జీఎం కేవీ రమణమూర్తి, ఎస్‌వోటూ జీఎం శాలెంరాజు, ఏజీఎం పర్సనల్ సాల్మన్, పర్సనల్ ఆఫీసర్ సలీం, ఐటీ మేనేజర్ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

రిజిస్టర్డ్ కార్మిక సంఘాలివే..

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ అయిన కార్మిక సంఘాల నుంచి 2016 నవంబర్‌లో లీగల్ డాక్యుమెంట్లు, వార్షిక నివేదికలను రీజినల్ లేబర్ కమిషనర్ స్వీకరించారు. దాని ప్రకారం 17 కార్మిక సంఘాలను రిజిస్టర్డ్ కార్మిక సంఘాలుగా ప్రస్తుత సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్ గుర్తించారు. ఆ సంఘాలకే పోటీ చేసే అవకాశం ఉండడంతో సంఘాల నాయకులతోనే ఎన్నికలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు.

ఐఎన్‌టీయూసీకి మూడు అనుబంధ సంఘాలు

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో మూడు సంఘాలు పనిచేస్తున్నాయి. సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి.నం : ఇ–755), సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రి.నం. : 2064), రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (రి. నం.: 491)లకు రిజిస్ట్రేషన్ నంబర్లు వేర్వేరుగా ఉండడంతో మూడు సంఘాలకు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంది.

సంఘాల వివరాలు ఇలా ఉన్నాయి.

- సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–755)
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్: 7)
- సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : 2064)
- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్: ఇ–1714)
- గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : బి–921)
- సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–468)
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–171)
- సింగరేణి మైనర్స్ అండ్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఎంఎస్–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–165)
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1820)
- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–121)
- ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1852)
- సింగరేణి గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఎ–885)
- సింగరేణి కాలరీస్ ఫిల్లర్స్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1463)
- రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (ఐఎన్‌టీయూసీ, రిజిస్ట్రేషన్ నంబర్ : 491)
- సింగరేణి ఐక్య గని కార్మిక సంఘం (ఏఐసీటీయూ, రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1154)
- శ్రామికశక్తి గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఏఐఎఫ్‌టీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1109)
- తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయీస్ ఆఫ్ సింగరేణి (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–2913)

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణిలో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాడుతుందని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ–3 గని గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గనులు ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కార్మికులను కోరారు. తాడిచర్ల–1, 2 గనులను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం, టీబీజీకేఎస్ యూనియన్‌లు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. టీబీజీకేఎస్, హెచ్‌ఎంఎస్ సంఘాలు గెలిస్తే తాడిచర్ల ఓసీలతో పాటు, అనిశెట్టిపల్లి, పునుకుడు చెలక, పెనగడప ఓసీలను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వానికి సహకరిస్తాయని విమర్శించారు. శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే–7 గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికుల 30శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సార్పీ, ఐకే బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, నాయకులు వీరమల్లు, కలవేణ శ్యాం, వేణుమాధవ్, మురళీచౌదరి, సారెందర్, మల్లికార్జున్, చక్రపాణి, శ్రీను, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలి

భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య


మొక్క నాటుతున్న అధికారులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్క సింగరేణీయుడు బాధ్యతగా స్వీకరించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ పి.కొండయ్య సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని కేటీకే లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఏరియా ఆస్పత్రి, ఏరియా స్టోర్స్‌లో సోమవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఏరియా ఆస్పత్రి, స్టోర్లలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించారు. మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం కొండయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు సింగరేణి సంస్థ ఈ నెల 16 నుంచి 31 వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఓటు జీఎం పద్మనాభరెడ్డి, ఏజీఎం సివిల్ శివరావు, పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ కాళేశ్వర్‌రావు, రాంకుమార్, లాంగ్‌వాల్ ప్రాజెక్టు గని మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సల్ల శ్యాంసుందర్, రెడ్డిమల్ల తిరుపతి, సిరిసనగండ్ల సాధన్, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందం జరగకపోతే సమ్మెకు సిద్ధం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు

సింగరేణి(కొత్తగూడెం): బొగ్గు గని కార్మికులకు ఈ నెల 31వ తేదీన 10వ వేతన ఒప్పందం జరగకపోతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసీ, వీకే–7షాఫ్ట్, ఆర్‌సీహెచ్‌పీల వద్ద ఏర్పాటుచేసిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితో కార్మిక సంఘాలు చర్చలను బహిష్కరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఒక దశలో 20 శాతం వేతన పెరుగుదలకు, 4 శాతం స్పెషల్ అలవెన్స్ ఇచ్చేందుకు యాజమాన్యం సిద్ధపడిందని, కానీ కేంద్రప్రభుత్వ వైఖరివల్ల మళ్లీ ప్రతిష్టంభన నెలకొందన్నారు. వేతన చర్చల్లో యాజమాన్యం హానికరమైన, నష్టదాయకమైన షరతులు పెట్టిందని ఆరోపించారు. బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, కె రమేష్‌బాబు, కర్ల వీరస్వామి, పి నాగేశ్వరరావు, కంప రాజయ్య పాల్గొన్నారు.

కార్మికులను మోసం చేసిన టీబీజీకేఎస్


హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులను మోసం చేసిందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ విమర్శించారు. సోమవారం ఆర్జీ–2 ఏరియా జీడీకే–7ఎల్ఈపీ గనిలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల వారసత్వ ఉద్యోగాలపై మొదటి సంతకం ఉంటుందన్న నాయకులు ఇప్పటికీ సాధించలేకపోయారన్నారు. కార్మికుల సభ్యత్వం డబ్బుల కోసం తగాదాలు పెట్టుకుని జైలుకెళ్లిన ఘనత వారికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘం అంతర్గత కుమ్ములాటల వల్ల స్ట్రక్చరల్ సమావేశాలు జరగకగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడ్డ హెచ్‌ఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు నాచగోని దశరథంగౌడ్, ప్రతాప్‌రావు, వీరస్వామి, పినకాసి మొగిలి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రియాజ్



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్‌వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రదానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.



యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4% నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3% మేడ్చల్ జిల్లా చివరి స్థానం



ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.



రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.



ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.



అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

12
మన కొత్తగూడెం
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం । ఆగస్టు । 29 । 2017

వెండితెర



తెలుగు:
నేనే రాజు నేనే మంత్రి: మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), **ఆనందో బ్రహ్మ:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **ఫిదా:** దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), **ఫిదా:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **జయ జానకి నాయక:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **శమంతకమణి:** వేణుగోపాల్ (పాల్వంచ), **దండుపాల్యం-2:** శాంతి, (పాల్వంచ), **లై:** పరమేశ్వరి (కొత్తగూడెం)

మున్సిపల్ సమాచారం

కొత్తగూడెం అర్బన్ : మున్సిపల్ కమిషనర్ సైపుల్లా అహ్మద్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

కొత్తగూడెం రైతుబజార్

కూరగాయలు		కిలో ధర(రూ.)
టమాట	–	40
పచ్చిమిర్చి	–	50
వంకాయ	–	25
బెండకాయ	–	40
చిక్కుడు	–	40
ఆలుగడ్డ	–	25
దొండకాయ	–	30
గోరుచిక్కుడు	–	40
బీరకాయ	–	40
కాకరకాయ	–	40
ఉల్లిగడ్డ	–	20
సొరకాయ	–	20
చామగడ్డ	–	40
దోసకాయ	–	35

–కొత్తగూడెం అర్బన్

బకాయిలు చెల్లించాలి

పాల్వంచరూరల్: మండల పరిధిలోని సోములగూడెం గ్రామపంచాయతీ బస్వతారకకాలనీలో సోమవారం అంగన్‌వాడీ పాండురంగాపురం సెక్టార్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి రాజు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలకు ఐదునెలలుగా ఆరోగ్యలక్ష్మి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సోయం రజ్యలక్ష్మి, పాయం భానుశ్రీ, అచ్చె సావిత్రి, సరిత, మంగమ్మ, రాంబాయి, స్వర్ణ, అచ్చమ్మ, సుజాత పాల్గొన్నారు.

21 మంది బైండోవర్

జూలూరుపాడు: పాపకొల్లు, పడమటనర్సాపురం గ్రామాలకు చెందిన 21 మంది బెల్ట్ షాపుల నిర్వాహకులపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇళ్ల రాజేష్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అల్లర్లు, గొడవలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా బెల్ట్ షాపు వ్యాపారులపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలి

జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్

కొత్తగూడెంరూరల్: నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేలా చిన్న పరిశ్రమల స్థాపనకు జిల్లా పరిశ్రమల శాఖ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుడి సామర్థ్యాన్ని పరిశ్రమల శాఖ వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ఐపీఏఎస్‌కు వచ్చిన 32 దరఖాస్తుల్లో 27 దరఖాస్తులకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీలో 27లో తొమ్మిదింటికి ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. ఈ పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి చెందనున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి అజయ్‌కుమార్, డీపీఓ, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధిఅధికారి, ఆర్డీవో ఏఓ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ రాంకిషన్

ఎంపీ పొంగులేటి పరామర్శ

జూలూరుపాడు: గుండెపుడి గ్రామ సర్పంచ్ పొనుగుపాటి శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబాన్ని ఆదివారం రాత్రి ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు.

తహసీల్దార్‌కు వినతి

జూలూరుపాడు: సాక్షర భారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ జక్కిని స్వర్ణకు గ్రామ కో ఆర్డినేటర్లు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ బి.లక్ష్మా, గ్రామ కోఆర్డినేటర్లు సుభద్ర, రమాదేవి, జనత, రేణుక, సుజాత, మోహన్‌రావు, డి.రవి, సంగం నాగరాజుపాల్గొన్నారు.

జీకేఓసీలో ఫొటో ఎగ్జిబిషన్

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకే ఓసీలో సింగరేణి డాక్యుమెంటరీ, ఎన్విరాల్‌మెంట్ ఎగ్జిబిషన్‌ను ఏరియా అధికారులు వ్యూపాయింట్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్విరాల్‌మెంట్ పట్ల అవగాహన కల్పించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని ర్యాలీ

కొత్తగూడెంరూరల్: సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ జేఏసీటీఓ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జేసీ రాంకిషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీటీఓ కన్వీనర్ బి.శ్రీనివాస్, కో కన్వీనర్ బిక్కులాల్, రత్నాకర్, వీరన్న, టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. శంకర్ రాందాస్, రాములు, ఏటీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సారయ్య పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తొలగించాలి

సింగరేణి(కొత్తగూడెం): రామవరం శివారు ప్రాంతంలోని కబరస్థాన్‌లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని డిమాండ్‌చేస్తూ.. జమా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కమిటీ సభ్యులు హఫీజ్ ఉద్దీన్, అబీద్, ముస్తాఫా పాల్గొన్నారు.

రుద్రంపూర్‌లో మదర్‌థెరిస్సా జయంతి



చీరలు పంపిణీ చేస్తున్న తాటిపల్లి శంకర్‌బాబు

సింగరేణి(కొత్తగూడెం): కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లో మదర్‌థెరిస్సా జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాటిపల్లి ట్రస్ట్ నిర్వాహకులు తాటిపెళ్లి శంకర్‌బాబు.. ట్రస్ట్ అభివృద్ధికి రూ.50 వేలను విరాళంగా అందజేశారు. అనంతరం వృద్ధులు, వితంతువులు సుమారు 150 మందికి చీరలు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జీవీకే మనోహర్, తాటిపల్లి శంకర్ బాబు, సర్పంచ్ గొగ్గెల లక్ష్మి, ఎంపీపీ బానోత్ కేష్లీ, వసుంధర, సీపీఐ నాయకులు బందెల నర్సయ్య, ఎండీ రజాక్, ఎండీ షబ్బీర్, పాల్గొన్నారు.



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

జూలూరుపాడు: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులు, బాధిత కుటుంబాలకు వైరా ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ వైరాలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. జూలూరుపాడు మండలం గుండ్లరేవు గ్రామానికి చెందిన బి.రామనాథంకు రూ.31 వేలు, కాకర్లకు చెందిన కళ్యాణం వెంకటప్పయ్యకు రూ.5 వేలు, తవిస్సిగుట్టతండాకు చెందిన బోడా రమేష్ ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందారు. దీంతో రమేష్ భార్య బుల్లికి రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మదన్‌లాల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడు చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు, నాయకులు కొమ్మినేని పాండురంగారావు, మచ్చా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బానోతు లాలు నాయక్, దుద్దుకూరి నాగేశ్వరరావు, బోడా భీమారావు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

31వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం పట్టణ పరిధిలోని పలు ఏరియాల్లో ఈనెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఆపరేషన్ ఎం.డి. రహీముల్ హుస్సేన్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటనలో విడుదల చేశారు.

టీ మాస్ ఫోరం జిల్లా కన్వీనర్‌గా మచ్చా

మంచుపల్లి: జిల్లా టీ మాస్ ఫోరం కన్వీనర్‌గా మచ్చా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. ఇటీవల కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన టీ మాస్ జిల్లా ఆవిర్భావ సదస్సులో నూతన కమిటీని ఎంపిక చేశారు. 184 సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో కన్వీనర్‌గా మచ్చా వెంకటేశ్వర్లు, చైర్మన్‌గా అడపాల కస్తూరి ఎన్నికయ్యారు.

సివిల్ సప్లై ఆర్ఐగా రవికుమార్

జూలూరుపాడు: కొత్తగూడెం సివిల్ సప్లై ఆర్ఐగా ఎస్.రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సివిల్ సప్లై ఆర్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.వెంకటేశ్వర్లు బదిలీపై పినపాక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. దీంతో ఆ స్థానంలో రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు.

6న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కొత్తగూడెంఅర్బన్: ఎస్సీ కార్పొరేషన్ 2017–18 సంవత్సరానికి గానూ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అహ్మద్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

అఖిలభారత యాదవ మహాసభ జిల్లా కమిటీ నియామకం

పాల్వంచరూరల్: అఖిలభారత యాదవ మహాసభ జిల్లా కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అల్లాడి పుల్లారావు యాదవ్, కార్యదర్శిగా కుక్కల చిన్న సాంబయ్యను ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

అటవీశాఖ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

పాల్వంచరూరల్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీకానున్న ఫారెస్ట్ ఆఫీసర్స్ రిక్రుట్‌మెంట్ పరీక్షలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏఆర్.సత్యావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌలీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.



Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2,... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా కైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



భద్రాద్రి కొత్తగూడెం | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తీసుకోండి

- గ్రీవెన్స్‌లో జిల్లా స్థాయి అధికారులు పాల్గొనకపోతే చర్యలు
- జాయింట్ కలెక్టర్ రాంకిషన్


గ్రీవెన్స్‌లో జేసీకి వినతి పత్రాలు ఇస్తున్న దృశ్యం

కొత్తగూడెంరూరల్: ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎంతటీవారరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజాదీవాస్ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మాత్రమే పాల్గొన్నాలని, లేని యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముందుస్తు అనుమతులు లేకుండా జిల్లా కార్యాలయలం నుంచి అధికారులు వదిలి వెళ్లవద్దన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు జిల్లా అధికారులు పరిశీలించి, ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు, ఆశ్వారావుపేట మండల కేంద్రానికి చెందిన వికలాంగురాలు నాగలక్ష్మీ తాను కంప్యూటర్ నేర్చుకున్నానని, తకు ఉపాధి కల్పించాలని కోరారు. సింగరేణి సంస్థలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కుటుంబాలలోని పిల్లలకు షాదీముబారక్ వర్తింప జేయాలని జేసీకి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో కిరణ్‌కుమార్, డీఆర్‌డీఓ జగత్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ రవింద్రనాథ్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

'సంక్షేమంలో సర్దుబాట్లు'పై దృష్టి

ఉపాధ్యాయ సంఘాలతో డీటీడీఓ సమీక్ష


ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడుతున్న డీటీడీఓ రామ్మూర్తి


భద్రాచలం: గిరిజన సంక్షేమ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలను ఆశ్రమాలుగా మార్పు చేస్తున్న క్రమంలో ఇక్కడ ఉపాధ్యాయుల సర్దుబాటుకై ఆ శాఖ అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్‌సీ భవనంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సీహెచ్ రామ్మూర్తి వివిధ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమయ్యారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తుండగా, ఇప్పుడు హడావుడిగా నూతన ఆశ్రమాలు ఏర్పాటు చేస్తుండడం, ఉపాధ్యాయుల సర్దుబాట్లలో అనేక అనుమానాలు రేకెత్తాయి. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం లేకుండానే డీటీడీఓ కార్యాలయ అధికారులు సర్దుబాట్లుకు సిద్ధం కావటం సర్వత్రా విమర్శలకు దారితీసింది. ఈ పరిణామాలపై 'సాక్షి 'దినపత్రికలో ఈనెల 21న 'సంక్షేమంలో సర్దుబాట్లు 'అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామ్మూర్తి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై ఏ మేరకు చర్యలు చేపట్టాలనే దానిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అం దరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుం టామన్నారు. సమావేశంలో ఏటీఓ రమణయ్య, సీఎంఓ భావ్ సింగ్, వివిధ సంఘాల ప్రతినిధులు కారం సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

సాక్షి ఎఫెక్ట్..

గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

భద్రాచలం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేలా ఐటీడీఏ యూనిట్ అధికారులు కృషి చేయాలని ఉప సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామ్మూర్తి అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి గిరిజన దర్బార్‌కు ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు, ఎస్ఓ డేవిడ్‌రాజ్‌లతో కలసి హాజరయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి గిరిజనులు అందజేసిన దరఖాస్తులను సంబంధిత యూనిట్ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కల్యాణలక్ష్మీ, ట్రైకార్, విద్యా, వైద్యం, పోడు భూములు తదితర సమస్యలపై వచ్చిన 80 దరఖాస్తులను తీసుకొని సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏపీడీ ఐకేపీ జయశ్రీ, ఏపీఓ పవర్ అనురాధ, ఏఓ తాతారావు, ఏపీఎం జాబ్స్ వెంకయ్య, ఆర్ఓఎఫ్ఆర్ డీటీ శ్రీనివాస్, యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

406.85 అడుగులకు పెరిగిన కిన్నెరసాని



పాల్వంచరూరల్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా కిన్నెరసాని నీటిమట్టం క్రమక్రమంగా గరిష్ట స్థాయికి పెరుతుంది. 407 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం గల కిన్నెరసాని జలాశయానికి ఎగువ నుంచి 300 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో సోమవారం సాయంత్రానికి 406.85 అడుగులకు నీటిమట్టం పెరిగినట్లు ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీరు తెలిపారు. 407 అడుగులకు నీటి నిల్వ పెరిగినట్లు అయితే ప్రాజెక్టు గేట్లు ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

అటవీ బీట్ అధికారి పరీక్షల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్: అటవీ బీట్ అధికారి ఉద్యోగ నియామకానికి టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నిర్వహించబడే పరీక్షలకు అవసరమయ్యే శిక్షణను ఉచితంగా ఐటీడీఏ ద్వారా ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పొందుటకు ముందుగా (www. studycircle. cgg. gov. in/ tstw)వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆన్‌లైన్ కాపీతో ప్రిన్సిపాల్ పీఈటీసీ, ఐటీడీఏ భద్రాచలం నందు రిపోర్టు చేయాలన్నారు. ఈ ఆన్‌లైన్ దరఖాస్తులు 28 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తుదారుల నుంచి ఇంటర్ మార్క్స్ మెరిట్ ఆధారంగా 100మందిని తీసుకుంటామని, అందులో ఎస్టీ 75, ఎస్సీ 15, బీసీ 10మందికి మహిళలకు 33, దివ్యాంగులకు 3శాతం మందిని ఎంపిక చేసి కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు సమాచారం కోసం 9949517122, 8500472083 నంబర్లకు సంప్రదించాలన్నారు.

నేషనల్ టాలెంట్ టెస్ట్‌కు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

కొత్తగూడెం: జాతీయ స్థాయిలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనదలిచిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి ఒక ప్రకటనలో తెలిపారు. విజ్ఞాన భారతి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని, 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఒక్కో విద్యార్థి రూ. 100 ఆన్‌లైన్ ద్వారా చెల్లించి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.వీవీఎం.ఓఆర్జీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో పేర్లను సెప్టెంబర్ 20లోగా రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. ర్‌సైన్స్, మేథమెటిక్స్, భారతీయ శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్రానికి అందించిన సేవలు, డాక్టర్ హోమిబాబా, డాక్టర్ విక్రమ్‌సారాబాయి జీవిత చరిత్ర, లాజిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అనే అంశాలపై ప్రశ్నలు ఉంటాయన్నారు.





ఈ ఫొటోలో కనిపిస్తున్న మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. అయినా రోడ్లు భవనాల శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మండల పరిధిలోని ఆసుపాక–నందిపాడు ప్రధాన రహదారి అటవీ ప్రాంతంలో ఉన్న ఈ మలుపు 'యూ'ఆకారంలో ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

ఆటల్లో మేటి..

జాతీయ స్థాయి పోటీలకు పార్కలగండి విద్యార్థులు

దమ్మపేట:

క్రీడల్లో రాణించాలంటే ఎంతో ఆసక్తి.. పట్టుదల ఉండాలి. నిరంతర సాధన.. కృషితో ప్రావీణ్యత పెంపొందించుకోవాలి. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు ఇవి సాధ్యం కాదు.. కానీ మండల, జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో దమ్మపేట మండలం పార్కలగండి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. విద్యతో పాటు క్రీడా ప్రతిభను పెంపొందించుకుని ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నారు. స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషనల్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరిలో వరంగల్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పార్కలగండి పాఠశాలకు చెందిన రాజేష్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఖేల్ ఇండియాలో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న మరో విద్యార్థి సురేష్ కూడా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఆ పాఠశాల పీడీ బొల్లి గోపాలరావు విద్యార్థులను క్రీడల్లో ఆటేదైనా విజయాల బావుటే అనే విధంగా తయారు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో పార్కలగండి ఆశ్రమ పాఠశాల నుంచి దాదాపు 70 మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. కేరళలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండల పరిధిలోని పార్కలగండి గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే.రాజేష్ ఎంపికయ్యాడు.





జాతీయ స్థాయి పోటీలకు రాజేష్

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 12, 13 తేదీల్లో తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలు జరిగాయి. అండర్–14 విభాగంలో లాంగ్ జంప్ పోటీల్లో రాజేష్ అత్యంత ప్రతిభ కనబరిచి కనబరిచి ప్రథమస్థానంలో నిలిచాడు. కేరళ రాష్ట్రంలో త్వరలో జరగబోయే జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీల్లో తెలంగాణా రాష్ట్రం తరపున పాల్గొంటాడు. అదే రాజేష్ వరంగల్‌లో ఈ ఏడాది జనవరిలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పార్కలగండి పాఠశాలకు చెందిన రాజేష్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం విధితమే.

ఆనందంగా ఉంది..



మా పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం చాలా ఆనందంగా ఉంది. నేర్చుకోవాలనే తపన ఉన్న విద్యార్థులు ఏదైనా సాధిస్తారు. వారిలో క్రీడా స్ఫూర్తి ఉంది. – బొల్లి గోపాలరావు, పీడీ పార్కలగండి

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో..



ఉపాధ్యాయుల ప్రోత్రాహం ఎంతో ఉంది. అందుకే క్రీడల్లో రాణించగలుగుతున్నాం. ఖేల్ ఇండియాలో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో పాలొన్నాను. ఇప్పుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను చాలా ఆనందంగా ఉంది. –సురేష్, విద్యార్థి

న్యూస్‌బాక్స్

మంత్రి తుమ్మలను కలిసిన సర్పంచ్

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం మండల పరిధిలోని పేరాయిగూడెం పంచాయతీ సర్పంచ్ నార్లపాటి సత్యవతి హైదారాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. ఆమెతోపాటు టీఆర్‌ఎస్ నాయకులు నార్లపాటి రాములు, మధుసుధన్‌రావుతోపాటు పలువురు ఉన్నారు.

'స్వాధార్ హోం'కు చేరిన బాలిక



బాలికతో మాట్లాడుతున్న సూపర్‌వైజర్

అశ్వారావుపేట: దమ్మపేట మండలం మారప్పగూడెం గ్రామానికి చెందిన కుర్సం శిరీష అనే గిరిజన మైనర్ బాలిక తల్లితండ్రులు చనిపోయారు. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పెంచుకుంటానని తీసుకువచ్చి చిత్రహింసలకు గురి చేస్తుండడంతో శిరీష పారిపోయి అశ్వారావుపేటలోని ఫ్రెండ్స్ యూత్ కార్యాలయానికి చేరింది. ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు, పేరాయిగూడెం ఎంపీటీసీ కొల్లి రవికిరణ్ చొరవ తీసుకుని ఐసీడీఎస్ అధికారులకు తెలియజేయడంతో సూపర్‌వైజర్ అన్నపూర్ణ బాలిక వద్దకు వచ్చి స్వాధార్ హోంకు తరలించేందుకు ఆమె వెంట తీసుకువెళ్లారు.

1న 'గూడెం'లో సదరం క్యాంప్

దమ్మపేట: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో సెప్టెంబర్ 1న సదరం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం నాగేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సదరం సర్టిఫికెట్ పొందిన వారు ఈ శిబిరానికి రావద్దని తెలిపారు. సదరం సర్టిఫికెట్ కోసం శిబిరానికి హాజరయ్యే వికలాంగులు రెండు పాస్‌పోర్టు ఫొటోలతో పాటు, ఆధార్ జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

రాష్ట్రం ఏర్పడ్డాకే విద్యారంగం అభివృద్ధి

టీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ నవీన్

దమ్మపేట: ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నిరాధరణకు గురైందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం (టీఆర్‌ఎస్‌వీ) జిల్లా కో ఆర్డినేటర్ గడిదెల నవీన్ అన్నారు. సోమవారం దమ్మపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక విద్యా ప్రణాళికను రూపొందించారని తెలిపారు. ప్రత్యేకించి గిరిజన బాలికల విద్యాభివృద్ధి కోసం గండుగులపల్లిలో ఏకలవ్య గురుకుల పాఠశాల, అంకంపాలెంలో గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాలో టీఆర్‌ఎస్‌వీ బలోపేతానికి సంఘం నాయకులు సైనికుల్లా పని చేయాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో టీఆర్‌ఎస్ విజయం కోసం టీఆర్‌ఎస్‌వీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమావేశంలో టీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు పానుగంటి మణికంఠ, ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జి మొరసం కార్తీక్, నాయకులు శ్రీకాంత్, రజాక్, ములకలపల్లి మండల బాధ్యుడు రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నవీన్



బ్యాంకుల్లో తగ్గని రద్దీ

ములకలపల్లి: ఉపాధి కూలీలు, పింఛన్ దారులను బ్యాంకులకు అనుసంధానం చేయడంతో అక్కడ రద్దీ పెరిగింది. మండలంలో రెండు ఏటీఎంలు ఉన్నప్పటికీ నోట్లు రద్దయినప్పటి నుంచి సరిగా పనిచేయడంలేదు. దీంతో ఏటీఎం కార్డులు ఉన్నవారంతా బ్యాంకును ఆశ్రయిస్తున్నారు. దీంతో నగదు కోసం ఖాతాదారులు బ్యాంకులో ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ కడుతున్నారు.

లోకల్ వాయిస్

నిధులు మంజూరు చేయాలి



ములకలపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయాలి. పాఠశాలలకు చుట్టూ ప్రహరీ గోడలు లేకపోవడంతో, పాఠశాల ఆవరణంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. రాత్రి పూట పశువులు వెళ్తున్నాయి. అన్ని పాఠశాలల్లో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలి. విద్యార్థులకు స్పోట్స్ కిట్స్‌ను అందజేయాలి.
– సందీప్, ఏఐఎస్‌ఎఫ్ వర్కింగ్ ప్రసిడెంట్

త్వరగా పూర్తి చేయాలి



ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మంగయ్యబంజర్ గ్రామం వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. నెలల గడుస్తున్న పనులు పూర్తి కాలేదు. దీంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సత్వర చర్యలు తీసుకుని రోడ్డు నిర్మాణం పూర్తి చేయించాలి.
– శ్యాం, మంగయ్యబంజర్, చంద్రుగొండ



వెండితెర




తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; **ఫిదా:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **వాసుకి:** శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; **గౌతంనంద:** శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,

వక్రతుండాయ..

గణపతి నవరాత్రులు సంబురంగా జరుగుతున్నాయి.. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పలుచోట్ల అన్నదానాలు, నిమజ్జనాలు చేశారు.

– అశ్వారావుపేట



దమ్మపేట: ఆర్లపెంటలో నిమజ్జనానికి తరలిస్తున్న యువకులు



అశ్వారావుపేటలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం



ఉసిర్లగూడెంలో ప్రత్యేక పూజలు



గుమ్మడవల్లిలో లడ్డూ దక్కించుకున్న భక్తులు



అశ్వారావుపేటరూరల్: ముగ్గులు వేస్తున్న యువతులు



అశ్వారావుపేటలో నిమజ్జనం సందర్భంగా నృత్యాలు

సామూహిక సెలవు మంజూరు చేయాలి

అశ్వారావుపేటరూరల్: సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఆశ్రమ ఉపాధ్యాయులు వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టు ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులంతా సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా నిర్వహించే అందోళనకు సాముహిక సెలవు కోరుతూ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంజీకే మూర్తికు ఈ వినతి పత్రాన్ని అందించారు. వారిలో ఉపాధ్యాయులు డీవీ రాంజీ, పీ శ్రీనివాస్, బీ శ్రీరాంమూర్తి, ఈసం రవీందర్, యూ నాగేందర్ ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బెల్లం పట్టివేత

అశ్వారావుపేటరూరల్: కాపుసారా తయారీ కోసం అక్రమంగా బెల్లం (తెలుపు), పటికను తరలిస్తున్న వాహనాన్ని సోమవారం స్థానికఎక్సై జ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఏపీలోని కిర్లంపుడి నుంచి వేలేరు పాడు మండలంలోని మేడేపల్లికి వ్యాన్‌లోఅక్రమంగా బెల్లం, పటికను తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సై జ్ సీఐ ఇందుమతి ఆధ్వర్యంలో సిబ్బంది అశ్వారా వుపేట మండలంలోని బచ్చువారిగూడెం సమీపంలో తెల్లవారుజామున పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాన్ని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి వాహనంలో ఉన్న 20 క్వింటాళ్ల బెల్లం, 100 కేజీల పటికను స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అలాగే బెల్లం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయగా, మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ సీఐ చెప్పారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాధారణంగా నల్లబెల్లంతో కాపుసారాను తయారు చేస్తుంటారని, కాని నల్లబెల్లం అక్రమ రవాణా ను అడ్డుకోవడంతో పాటు లభ్యం కాకపోవడంతో కొంత మంది వ్యక్తులు తెల్ల బెల్లంతోనే కాపు సారాను తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిలో భాగంగానే సారా తయారీకి తెల్లబెల్లం తరలిస్తుండటంతో స్వా ధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ దాడిలో ఎక్సై జ్ ఎస్ఐ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబల్ ఖాదర్‌బాబా, సిబ్బం ది తులసయ్య, బీ నాగలక్ష్మిలు పాల్గొన్నారు.



నిందితులను అరెస్ట్ చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

గ్రీవెన్స్‌లో దరఖాస్తులు

చంద్రుగొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా తహసీల్దార్ కనకదుర్గకు దరఖాస్తులు అందించారు. ఇటీవల తన దుక్కిటెద్దు విద్యుద్ఘాతంతో మరణించిందని నష్టపరిహారం ఇప్పించాలని మద్దుకూరుకు చెందిన దేవిక అనే మహిళ ఫిర్యాదు చేసింది. చంద్రుగొండలోని తన పట్టాభూమి అన్యాక్రాంతం చేశారని ఆ భూమిని తనకు ఇప్పించాలని దుంపా వీరయ్య అనే ఆదివాసీ గిరిజనులు ఫిర్యాదు చేశాడు. ఇలా అనేక గ్రామాల నుంచి భూవివాదాలపై రైతులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలపై విద్యార్థులు తహసీల్దార్‌ను కలిశారు.

సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



ములకలపల్లి: తమ కొడుకు ఆచూకీ తెలియజేయాలంటూ ఓ కుటుంబం సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ములకలపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. ములకలపల్లి చర్చి ఏరియాకు చెందిన సంఘం జానకమ్మ–పాపారావుల కుమారుడు సంఘం సతీష్‌ను, రాజపేటకు చెందిన బండారు రవి ఇతర రాష్ట్రాల్లో మట్టి పనుల నిమిత్తం తల్లిదండ్రులకు చెప్పకుండానే తీసుకెళ్లాడని ఆందోళన చేపట్టారు. అడిగితే తమకు తెలియదని చెబుతున్నారని.., దీంతో ఆందోళనకు దిగామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరాటి ప్రసాద్, సీపీఐ నాయకులు రమేష్, నీలం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా..

నేడు గ్రామసభలు

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఎంపీడీఓ దీవి శ్రీలలిత తెలిపారు. మండల పరిధిలోని అచ్యుతాపురం పంచాయతీలో ఉదయం 9గంటలకు, ఊట్లపల్లి పంచాయతీలో ఉదయం 10.30గంటలకు, కొత్త మామిళ్లవారిగూడెం పంచాయతీలో 11.30గంటలకు, తిరుమలకుంట పంచాయతీలో 12.30గంటలకు, ఆసుపాక పంచాయతీలో మధ్యాహ్నం 1.30గంటలకు, నారాయణపురం పంచాయతీలో 2.30గంటలకు, గుమ్మడవల్లి పంచాయతీలో 3.30గంటలకు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాజేశ్వరరావు మృతి

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని రాజాపురం గ్రామానికి చెందిన ప్రముఖ భూస్వామి కాళ్ళూరి రాజేశ్వరరావు (84) అనారోగ్యంతో సోమవారం మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మరణించాడు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు రాజేశ్వరరావు సమీప బంధువు. రాజేశ్వరరావు మృతి వార్త తెలియడంతో పరిసర గ్రామాల నుంచి జనం భారీగా తరలివచ్చారు.

‘పతనం తప్పదు’

అశ్వారావుపేట: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించిన పాలకులకు పతనం తప్పదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విద్యుత్ అమర వీరుల 18వ వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

చంద్రుగొండ: పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ ఆందోళనలో ఆదివాసీలు, గిరిజనులు కదం తొక్కారు. బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన ప్రధానసెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇల్లెందు, గుండాల మండలాల్లో న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణులపై పోలీసులు దాడులు, నిర్భందాలు ఆపాలని తహసీల్దార్ కనకదుర్గకు మెమోరాండం అందించారు. ఈ ఆందోళనలో ఆ పార్టీ నాయకులు ఉమర్, వరికూటి వెంకట్రావ్, డి.దాస్, లాలు, రమేష్, చెన్నారావు, కుమార్ పాల్గొన్నారు.

ఆసుపాకలో వైద్యశిబిరం

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వినాయకపురం పీహెచ్‌సీ, 104 వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 64 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా నలుగురు జ్వరపీడితులను గుర్తించారు. అలాగే జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అనంతరం అవగాహన కల్పించారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. స్వల్పంగా జ్వరాలతో ఉన్న వారిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు.





దుమ్ముగూడెం: మండలంలో అచ్యుతాపురం–సుబ్బారావుపేట సిమెంట్ రోడ్డు బురద మయంగా మారింది. రహదారి సౌకర్యం కోసం ప్రభుత్వం సిమెంట్ రోడ్డు నిర్మించినప్పటికీ పొలం గట్ల మట్టి ఆ రోడ్డు పైకి చేరడంతో పాటు ట్రాక్టర్లు పశువులు తిరుతుండడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది. అధికారులు స్పందించి మట్టిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలి.

పంపిన వారు: సోయం కామరాజు, అచ్యుతాపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

డబుల్..ట్రబుల్..

- ముందుకు సాగని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు
- పనుల వేగవంతానికి చర్యలు శూన్యం
- పథకంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న ప్రభుత్వం





చర్లలో నత్తనడకన సాగుతున్న డబుల్‌బెడ్‌రూం పనులు (ఇన్‌సెట్) ఇళ్ల నిర్మాణాల కోసం ఆర్ కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం

చర్ల: పేదలకు పక్కా ఇళ్లు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చర్ల మండలంలో ముందుకు సాగడం లేదు. ఈ పథకం ద్వారా చర్ల మండలంలో ఆర్ కొత్తగూడెం, లక్ష్మీకాలనీ (చర్ల)లో 80 ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. ఈ ఏడాది జనవరి 23న ఆర్ కొత్తగూడెంలో 40 ఇళ్లకు, లక్ష్మీకాలనీలో 40 ఇళ్లకు రాష్ట్ర రోడ్లు భవనాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేసి ఏప్రిల్ చివరి నాటికల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో పాటు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5.04 లక్షలు, విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి, రోడ్లు తదితర సౌకర్యాల కల్పనకు అదనంగా మరో రూ.1.24 లక్షలను ప్రభుత్వం నిర్మాణ వ్యయం కింద ప్రకటించింది. మొత్తంగా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.6.28 లక్షల రూపాయలను కేటాయించి పనులకు టెండర్ పద్ధతిన కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఈ పనుల పర్యవేక్షణను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖకు అప్పగించగా వారు పట్టించుకోకపోవడంతో పనులు మంద కొడిగా సాగుతున్నాయి. కాగా మండలంలోని ఆర్ కొత్తగూడెం, లక్ష్మీకాలనీ (చర్ల) పనులు ప్రారంభించినా ఆరంభంలో ఆగమేగాల మీద పనులు సాగించారు. అటు తరువాత ఈ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించకపోవడంతో పనులు నత్తనడకన సాగిస్తున్నారు. అయితే వీటి నిర్మాణాలు చేపట్టిన సమయంలో ఏప్రిల్, మే చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తారంటూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఆశతో ఎదురు చూడగా పనుల్లో వేగం తగ్గడంతో లబ్ధిదారుల్లో ఆశలు సన్నగిల్లాయి. లక్ష్మీకాలనీలో చేపట్టిన 40 ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కేవలం 25 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తి కాగా. ఆర్ కొత్తగూడెం చేపట్టిన 40 ఇళ్ల నిర్మాణాల్లో కేవలం కేవలం 15 మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా మిగిలిన ఇళ్ల నిర్మాణాలు, వాటికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు, రహదార్లు ఇతర పనులన్నీ చూస్తే మరో 8 నెలలైనా ఈ పనులు పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇచ్చేందుకు తీసుకొచ్చిన ఈ పథకం మొదటి దశలోనే ఇంత నిర్లక్ష్యంగా సాగుతుందంటే అటు తరువాత చేపట్టబోయే రెండు, మూడు విడతల పరిస్థితి ఎలా ఉంటుందోనని, ఎన్ని ఏళ్లకు ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందుతాయోనని మండల ప్రజానీకం అయోమయానికి గురవుతున్నారు.

ఈ ఇళ్లు ఎన్నాళ్లకు పూర్తవుతాయో....



పేదల కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఎనిమిది నెలలుగా కొనసాగుతున్నాయి. ఇవి ఎప్పుడు పూర్తవుతాయో. మా లాంటి పేదోళ్లకు ఎప్పుడు ఇస్తారో అర్థం కావడం లేదు. త్వరగా పూర్తిగా చేసి మాలాంటి పేదోళ్లకు ఇవ్వాలి.

మడకం ఇరమయ్య, వీరాపురం

వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తాం...



చర్ల మండలంలోని లక్ష్మీకాలనీ, ఆర్ కొత్తగూడెం గ్రామాలలో చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు వర్షాల కారణంగా జాప్యం జరుగుతోంది. సెప్టెంబర్ చివరి నాటికి లక్ష్మీకాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దసరా నాటికి ఆర్ కొత్తగూడెంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తి చేయిస్తాం.

రామారావు, ఏఈ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ, భద్రాచలం

న్యూస్‌బాక్స్

రామాలయంలో అన్నదానానికి వితరణ



ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఆలయ ఇన్‌స్పెక్టర్ శేఖర్

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమానికి ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన భక్తులు రూ.50వేలను వితరణగా అందజేశారు. గుంటూరు జిల్లా గురజాలకు చెందిన యు.శంకరయ్య, శశికళ దంపతులు సోమవారం రామాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిత్యాన్నదానానికి నగదును కౌంటర్‌లో అందజేశారు. వారికి ఆలయాధికారులు వితరణకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.

మలేరియా కిట్లు పంపిణీ



ఆశలకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ

పర్ణశాల: మండలంలోని ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని ఆశ వర్కర్లకు సోమవారం పర్ణశాల వైద్యశాలలో ఎంపీపీ తెల్లం సీతమ్మ మలేరియా కిట్లను పంపిణీ చేసీ ఆమె మాట్లాడారు. ఈ కిట్లను ఆశ వర్కర్లు సద్వినియోగం చేసుకోని మలేరియాను అరికట్టాలన్నారు. అనంతరం పర్ణశాల వైద్యులు డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో జిల్లాలోనే మొదటి సారిగా ఈ మలేరియా కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కిట్‌లో మలేరియా జ్వరానికి సంబంధించి అన్ని వయస్సుల వారికి మందులతో పాటు రక్త పరీక్ష కిట్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంచార వైద్యులు డాక్టర్ రవీందర్, సబ్‌యూనిట్ అధికారి హన్మంతు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భద్రాద్రి అభివృద్ధిపై దృష్టి సారించాలి

ఎంపీ రేణుకా చౌదరికి మండల కాంగ్రెస్ నాయకుల వినతి



వినతిపత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భద్రాచలంటౌన్: భద్రాచలం అభివృద్ధికి ఐటీసీ పీఎస్‌పీడీ నుంచి నిధులను మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకాచౌదరిని కోరారు. సోమవారం రామయ్యను దర్శించుకోవడానికి వచ్చిన ఆమెకు ఈ సమస్యను విన్నవించారు. గత 13సంవత్సరాలుగా భద్రాచలం అభివృద్ధికి ఎటువంటి నిధులను ఐటీసీ యాజమాన్యం ఇవ్వలేదని, ఐటీసీ కర్మాగారం నుంచి వెలువడుతున్న వ్యర్థ కాలుష్యం వలన ఈ ప్రాంత ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఐటీసీ యాజమాన్యానికి వచ్చిన లాభంలో 2శాతం నిధులను ఈ ప్రాంతానికి కేటాయించే నిబంధన ఉన్నప్పటికీ వారు బేఖాతరు చేస్తున్నారని, భద్రాచలం డివిజన్ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైనందున ఐటీసీ ఉద్యోగాల్లో గిరిజన యువతకు ప్రాధాన్యం కల్పించే విధంగా ఐటీసీ యాజమాన్యాన్ని ఒప్పించాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తాండ్ర రమణ,నరేష్, డేగల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

అధ్వానంగా అంతర్గత రోడ్లు



పర్ణశాల: మండంలోని కాశీనగరం గ్రామంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షాకాలం కావడంతో బురదతో నడవలేని దుస్థితి. రోడ్లకు ఇరు వైపులా మురికి కాల్వలు లేకపోడంతో వర్షం పడితే రోడ్లపై నీరు నిలిచి నడవలేని పరిస్థితి. అధికారులు ఇప్పటికైన గ్రామంలో రోడ్లు నిర్మించే దిశగా చర్యలు తీసుకోవాలి.


వెంకటేశ్వరరావు,
కాశీనగరం, పర్ణశాల

స్వయం పాలన కోసం ఐటీడీఏ చర్యలు తీసుకోవాలి

భద్రాచలంటౌన్: ఆదివాసీల స్వయం పాలన కోసం ఐటీడీఏ చర్యలు తీసుకోవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. సోమవారం జీఎస్‌పీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న దీక్షలు 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటూ పోతే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి పుట్టగతులుండవన్నారు. జీఓ నం.54ను రద్దు చేయకపోతే ఆమరణ దీక్షలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దుర్గాభవాని, ప్రమీల, సులోచన, శ్రీలత పాల్గొన్నారు.



వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.

అర్జున్‌రెడ్డి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

వీఐపీ–2
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.



రోడ్డు మధ్యనే పార్కింగ్

భద్రాచలం: పట్టణంలోని ప్రధాన రహదారిపై ఇష్టారీతిలో జామాయిల్ కర్రతో వస్తున్న ట్రాక్టర్‌లను పార్కింగ్ చేస్తున్నారు. జనసంచారం అధికంగా ఉండే బస్టాండ్ వంటి ప్రాంతంలో కూడా ఇలా జామాయిల్ ట్రాక్టర్‌లను రోజంతా రోడ్డుపైనే పెడుతుండటంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఒక్కో సారి నడిరోడ్డుపైనే ట్రాక్టర్ ఆగిపోతున్నాయి. వాహనాల్లోంచి కర్రలు జారిపడుతుంటంతో వెనుక వెళ్లే వాహనదారులు, ప్రయాణీకులు భయాందోళనలు చెందుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లింఘించే వారిపై ఇక్కడి అధికారులు పట్టించుకోవడంలేదని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు.

31న రామాలయం హుండీ ఆదాయం లెక్కింపు

భద్రాచలంటౌన్: భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామివారి హుండీల ఆదాయాన్ని ఈనెల 31న లెక్కించనున్నట్లు దేవస్థానం ఈఓ ప్రభాకర శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31న ఉదయం 7గంటలకు లెక్కించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



నూతన క్రీడా దుస్తులతో విద్యార్థినులు

దుమ్ముగూడెం: మండలంలో లక్ష్మీనగరం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం రూ.18 వేల విలువ చేసే క్రీడా దుస్తులను 60 మంది విద్యార్థులకు హెచ్‌ఎం చంద్రకళ పంపిణీ చేశారు. కాగా పాఠశాల హెచ్‌ఎం చంద్రకళ, ఉపాధ్యాయ సిబ్బంది ఆర్థిక సాయంతో ఈ క్రీడా దుస్తులు కొనుగోలు చేసి విద్యార్థులకు అందించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటుక్రీడలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో పీడీ ఆదినారాయణ, పీఈటీలు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

భద్రాచలం అర్బన్: భద్రాచలం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా స్థావరాలపై సోమవారం దాడులు నిర్వహించారు. స్థానిక ఆదర్శనగర్, అశోక్‌నగర్ కాలనీ, రెవెన్యూ కాలనీ, జగదీష్ కాలనీ, చప్టా దిగువ, శిల్పీనగర్, కొర్రాజుల గుట్ట, రాజుపేట, ఏఎస్‌ఆర్ కాలనీ, ఏఎంసీ కాలనీ, మార్కెట్ ఏరియాలలో, బూర్గంపాడు మండలంలోని సారపాక, గాంధీనగర్, భాస్కర్‌నగర్, ఇరవెండి, మోతే గ్రామాలలో దాడులు నిర్వహించి నాటుసారాను విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎల్.జయశ్రీ తెలిపారు. వారి వద్ద నుంచి 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని మద్దాయిలను రిమాండ్‌కు తరలించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ పీ.శైలజ, హెడ్‌కానిస్టేబుల్ ఎస్‌డీ అలీం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఏటీఎఫ్ ధర్నా

భద్రాచలం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించి అనంతరం ఐటీడీఏ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు మాట్లాడుతూ.. ఐటీడీఏ ఉపాధ్యాయులు జీఓ నం. 515 ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 1976 నుంచి చెలామణి అవుతున్నారని, ఈ క్రమంలో 1998 నుంచి 2005 వరకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు అయినప్పటికీ ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఆ ఫలాలు అందకుండా గిరిజనేతర ఉపాధ్యాయ సంఘాలు అడ్డుకున్నాయన్నారు. రాష్ట్ర్ర ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను ఐటీడీఏ ఉపాధ్యాయులుకు వర్తింప జేయాలని, ప్రత్యేక జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీడీఓ రామ్మూర్తికి అందజేశారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెండబోయిన జయబాబు, ఏటీఎఫ్ నాయకులు కుర్సం రమేష్‌బాబు, సున్నం నాగేశ్వరరావు, కొర్ర వెంకటేష్, చాపల రమేష్, కుంజా శ్రీనివాస్, మోకాళ్ల రామచంద్రు, పర్శిక నాగేశ్వరరావు, పాయం రమణయ్య పాల్గొన్నారు.



డీటీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న ఏటీఎఫ్ నాయకులు

ఘనంగా గణనాథుడికి పూజలు



మహిళలు తయారు చేసిన ప్రత్యేక శివలింగాలు

భద్రాచలంటౌన్: పట్టణంలోని ఇందిరా మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మహిళలు శివలింగాలను తయారు చేసి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా గణనాథులకు వీడ్కోలు...

దుమ్ముగూడెం: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడికి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలో లక్ష్మీనగరం ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకుడిని సోమవారం పుర వీధులలో ఊరేగిస్తూ గణనాథుని తల్లి అయిన గంగమ్మ ఒడికి చేర్చారు. ఊరేగింపులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గణేష్ మహరాజ్‌కీ జై...అంటూ డప్పు వాయిద్యాల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యారంగ సమస్యలపై మిలిటెంట్ ఉద్యమాలు



ఎన్నికైన మండల నూతన కమిటీ

దుమ్ముగూడెం: విద్యారంగ సమస్యల పరిష్కారానికై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తాని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మడి రాజు అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య దుమ్ముగూడెం మండల మహాసభ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నూతన మండల కమిటీ ఎంపిక...

ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా గౌతమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మహిళా కన్వీనర్‌గా పాయం పద్మ, కో కన్వీనర్‌గా జ్యోతిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నోముల రామిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు మట్టా నర్సింహారావు, రమేష్, విజయ, లక్ష్మీ, రాము, సురేష్, లక్ష్మణ్, రాణి పాల్గొన్నారు.

నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

దుమ్ముగూడెం: మండంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీఓ రమాదేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రుణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కుల, ఆదాయ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డు, ఇతర సర్టిఫికెట్లతో ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో హాజరుకావాలన్నారు.

తప్పును కప్పి పుచ్చుకునేందుకే ఆరోపణలు

దుమ్ముగూడెం: చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి బురద జల్లే నీచ రాజకీయాలు మానుకోవాలని ఏవీఎస్పీ జిల్లా కార్యదర్శి సోయం కామరాజు అన్నారు. మండలంలోని అచ్యుతాపురంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్రమాలకు పాల్పడుతున్న తూరుబాక వీఆర్వో వెనుక ఉండి డబ్బులు వసూళు చేయడంలో వారికి సహకరించిన టీడీపీ గిరిజన సంఘం అధ్యక్షుడుకి చిత్తశుద్ధి ఉండే గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అక్రమాలకు పాల్పడిన వీఆర్వోలను సస్పెండ్ చేసీ, వారు చేసిన అక్రమాలపై తక్షణమే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పూనెం బాబూరావు, మల్లూరు, కన్నయ్య, ప్రసాద్, లింగయ్య, శ్రీను, రాజులు, నారాయణ, సత్తిబాబు, భద్రమ్మ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

జి. శంకర్
అంశం: జీసీసీ అభివృద్ధి
భద్రాచలం బ్రాంచి మేనేజర్



ప్రశ్న: బ్రాంచి పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి.?

జవాబు:గిరిజన సహకార సంస్థ బ్రాంచి పరిధిలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలు ఉన్నాయి.

ప్రశ్న: వీటి పరిధిలో ఎన్ని డిపోలు ఉన్నాయి.?

జవాబు: 18 డిపోలు ఉండగా, ఇందులో 5 స్వయం సహాయక సంఘాల వారు నిర్వహిస్తున్నారు. మిగతా 13 డీఆర్ డిపోలు ఉన్నాయి.

ప్రశ్న: డీఆర్ డిపోల పనితీరు ఎలా ఉంది.?

జవాబు: డీఆర్ డిపోల ద్వారా గిరిజనులకు అవసరమైన నిత్యావసర సరుకులను నాణ్యమైనవి, మార్కెట్ ధర కంటే తక్కువకే అందించేలా ఏర్పాట్లు చేశాం. వీటికి గిరిజనుల నుంచి ఆదరణ కూడా బాగుంది.

ప్రశ్న: డీఆర్ డిపోల ద్వారా ఏడాదికి వ్యాపార లక్ష్యమెంత.?

జవాబు: డీఆర్ డిపోల ద్వారా ఏడాదికి రూ.66లక్షల సరుకులను విక్రయించాలనే లక్ష్యం, మార్చి నుంచి ఇప్పటి వరకూ 17.02 లక్ష్యల వ్యాపారం వచ్చింది.

ప్రశ్న: గిరిజనులకు మేలు చేసేందుకు ఏ మేరకు కార్యాచరణ చేస్తున్నారు.?

జవాబు: గిరిజనులకు తోడ్పాడునందించేందుకే జీసీసీ ఏర్పాటైంది. నాణ్యమైన సరుకులు వారికి చెంతకే తీసుకెళ్తున్నాము. అటవీఫలసాయాలను కూడా వారి నుంచి కొనుగోలు చేస్తున్నాము. వచ్చే నెల నుంచి శానటరీ నాఫ్‌కిన్స్ కూడా విక్రయిస్తాము.

– భద్రాచలం





గుండాల: మా పాఠశాలకు వెళ్లే వీధి పూర్తిగా బురదమయమైంది. దీంతో విద్యార్థులు, స్థానికులు నడవలేక పోతున్నారు. అధికారులు బ్లీచింగ్ చేయడం లేదు. వర్షపు నీరు నిలువ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతుంది. నిత్యం విద్యార్థులు అందులో పడుతున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు



అన్నదానం చేస్తున్న వైవీ పురుషోత్తం



నృత్యాలు చేస్తున్న భక్తులు



సీతంపేటలో అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

మణుగూరుటౌన్: మండలంలోని సుందరయ్య నగర్, శివలింగాపురం, అంబేడ్కర్ సెంటర్, శివాజీ నగర్, ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకులతో పాటు పలు ప్రాంతాలలో కొలువైన విజయ విఘ్నేశ్వరుల మూడురోజుల పాటు పూజలు అందుకొని సోమవారం కమిటీల ఆధ్వర్యంలో మేలతాళాలతో గణపతి బొప్పా మోరియా అనే టీషర్టులు ధరించి యువకుల నృత్యాలతో అంబేడ్కర్ సెంటర్ మీదుగా ప్రధాన రహదారి వెంట ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

అశ్వాపురం: మండల పరిధిలోని జగ్గారంలో బొడ్రాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వైవీ పురుషోత్తం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వైవీ పురుషోత్తం, వీరన్న, అశోక్, సుబ్బారావు, వెంకటేశ్వర రావు, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: పీవీ కాలనీ పరిధిలోని ఎంసీ క్వార్టర్ల ఏరియాలో పంచమ విఘ్నేశ్వరస్వామి ఉత్సవాల సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని విజయవిఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏరియా పర్సనల్ మేనేజర్ ఆర్ సీతారాం హరితహారంతో భాగంగా మొక్కలు నాటారు.

అశ్వాపురం: మండల పరిధిలోని ఆమెర్ధ పంచాయతీలోని ఆదివాసీ గ్రామమైన సంద్రలబోడులో సోమవారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత బొజ్జ గణపయ్యకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జనంలో గ్రామస్తులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ ఊరేగింపు నిర్వహించారు.

పినపాక: మండలంలోని సీతంపేటలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉడుముల లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొండేరు నాగభూషణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాగి లక్ష్మీ నారాయణ, గుండారపు రాంబాబు, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాకలో..

మండల పరిధిలోని ఉప్పాకలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏడూళ్ల బయ్యారం ఎస్సై రతీష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

వినతుల స్వీకరణ

పినపాక: మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం పంచాయతీ కార్యాలయంలో సోమవారం పినపాక తహసీల్దార్ యూసఫ్ షరీఫ్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పంచాయతీ పరిధిలోని భూములకు, వారసత్వ పట్టాలు, భూముల పేర్లు మార్పిడి తదితర అంశాలపై భూ యజమానులపై, రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వినతులు పూర్తిగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వీరయ్య, వీఆర్వో నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

టీఎం జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగేశ్వరరావు



నియామకపత్రం అందజేస్తున్న పిడమర్తి రవి

అశ్వాపురం: తెలంగాణ మాదిగ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన గద్దల నాగేశ్వరరావును నియమించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సంఘం జిల్లా స్థాయి సమావేశంలో టీఎం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో సోమవారం గద్దల నాగేశ్వరరావు స్థానిక విలేకరులతో మాట్లాడాడు. సంఘం ఏర్పాటైనప్పటి నుంచి సంఘంలో పని చేస్తున్నందుకు తనకు గుర్తింపు లభించిందన్నారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, సంఘం జిల్లా అధ్యక్షుడు మోదుగు ప్రభాకర్, గద్దల అంజిబాబు, వినాయకరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పీవీ కాలనీలో స్వచ్ఛ్ పక్వాడ



మొక్కలు నాటుతున్న అధికార ప్రతినిధి సీతారాం

మణుగూరు: సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరు ఏరియాలో సోమవారం పీవీ కాలనీలో స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా అధికార ప్రతినిధి రావు సీతారాం పాల్గొని పరిసరాలలో చెత్తా చెదారాన్ని తొగించే కార్యక్రమంలో పాల్గొని ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి నాగేశ్వరరావు, అటవీ అధికారి నవీన్, కె.ఉషశ్రీ, వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, సివిల్ ఈఈ వెంకటరావు, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ రాయుడు, కార్మికులు, పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యాసాధనకు ఉద్యమించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రాహుల్



మాట్లాడుతున్న రాహుల్

మణుగూరురూరల్: శాస్త్రీయ విధ్యాసాధనకు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపుశెట్టి రాహుల్ పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులు చదువుకొనే పాఠ్యాంశాలల్లో కేంద్ర ప్రభుత్వం మత విద్వేశాలను రెచ్చగొట్టే రాముని ఇతిహసాలను చేర్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దీన్ని తమ సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. విద్యా ఉపాధి హక్కులు కల్పించాలన్నారు. 81సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కోలా భాస్కర్, కళ్యాణ్, రవి, ప్రవీణ్, సాయిరాం, పవన్‌కళ్యాణ్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

ఎస్కే సాబీర్ పాషా

బూర్గంపాడు: ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సారపాకలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న పాలకులపై పార్టీ శ్రేణులు పోరాటాలు కొనసాగించాలన్నారు. పార్టీ విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా పోరాటాలతో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచార్భాటాలతోనే పాలన కొనసాగిస్తున్నాయన్నారు. పేదలకు, సామాన్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయన్నారు. పాలకుల వైఖరిని ఎండగడుతూ ప్రజలకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, బొల్లోజు అయోధ్య, వాసిరెడ్డి మహేంద్ర, సీనియర్ నాయకులు పేరాల శ్రీనివాస్, ముత్యాల విశ్వనాధం, సప్కా నాగేశ్వర రావు, కేసుపాక నర్సింహారావు, మువ్వ వెంకటేశ్వర్లు, పాండవులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



నిన్నుకోరి : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్(బండారుగూడెం), గౌతమ్‌నంద: శివం (సారపాక) బూర్గంపాడు, బాహుబలి–2: సీతారామ థియేటర్



ఈ మలుపు.. ప్రమాదానికి పిలుపు

అశ్వాపురం: గరిఒడ్డు–నెల్లిపాక క్రాస్ రోడ్డు మూల మలుపు ప్రమాదకరంగా మారింది. ఆర్‌అండ్‌బీ అధికారులు మూల మలుపు వద్ద ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోపాటు ఈ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలను అంచనా వేయలేక పలు ప్రమాదాలు జరుగుతున్నాయి.

పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు కృషి చేస్తా..

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని నెల్లిపాక బంజర హైస్కూల్, మల్లెలమడుగు ప్రాథమిక పాఠశాలల్లో నూతనంగా నిర్మించిన వంట గదులను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. నెల్లిపాక బంజర హైస్కూల్‌లో డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం రూ. కోట్ల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్‌విజయనిర్మల, జెడ్పీటీసీ తోకల లత, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, తహసీల్దార్ కే.విజయ్‌కుమార్, ఎంపీడీఓ జీ.శ్రీదేవి, ఎంఈఓ జీవీ.రమణ, సర్పంచ్‌లు బేతం మల్లీశ్వరి, ఏనుగు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ బలరాం, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..

మణుగూరు: నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో టీబీజీకేఎస్ విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బూర్గంపాడు ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, మాదాడి రాజేష్, పెద్ది నాగకృష్ణ, టీబీజీకేఎస్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, జీవీ, కత్తిరాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ఐటీసీ పీఎస్‌పీడీ విస్తరణకు చొరవ తీసుకోవాలి

బూర్గంపాడు: సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ విస్తరణకు చొరవ తీసుకోవాలని ఐటీసీ పీఎస్‌పీడీ గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మారం వెంకటేశ్వరరెడ్డి కోరారు. సారపాక ఐటీసీ అతిథి గృహంలో సోమవారం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరిని కలసి వినతిపత్రం అందజేశారు. ఐటీసీ పీఎస్‌పీడీ మెగా ప్రాజెక్టుకు గతంలోనే ప్రభుత్వం భూమిని కేటాయించిందని, కొన్ని పర్యావరణ అనుమతులు ఇప్పించి పరిశ్రమ విస్తరణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఐటీసీ పీఎస్‌పీడీలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు డీఏను వర్తింపజేయాలని, ఈఎస్‌ఐలో వైద్య సేవలను అందించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కార్మిక సంఘ నేతలు యారం పిచ్చిరెడ్డి, యిమడాబత్తుని వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలి



మాట్లాడుతున్న కాసాని ఐలయ్య

మణుగూరురూరల్: విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు శ్రామిక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బషీర్‌బాగ్ ఘటనకు 17ఏళ్లు పూర్తయ్యాయన్నారు. నాడు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఏ విధంగా పోరాటాలు చేశామో అదే విధంగా ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. అమరుల స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, కాటిబోయిన నాగేశ్వరరావు, బండి రాజేష్, నైనారపు నాగేశ్వరరావు, వెంకట్రావ్, రాంబాబు, రాజు నర్సింహారావులు పాల్గొన్నారు.

ఐటీసీ పీఎస్‌పీడీ అతిక్రమణలను నియంత్రించాలి

బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

బూర్గంపాడు: సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ పారిశ్రామిక నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ పరిశీలనకు వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐటీసీ అతిక్రమణలను ఆయన వివరించారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను ఐటీసీ పీఎస్‌పీడీ విస్మరిస్తుందన్నారు. ఐటీసీ వలన వచ్చే వాయు, జల కాలుష్యానికి స్థానికులు రోగాల పాలవుతున్నారని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారిపై ఐటీసీకి వచ్చే కలప లారీలను నిలుపుదల చేస్తున్నారని వివరించారు. స్థానికంగా ఐటీసీ వలన కలిగే ఇబ్బందులను వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారామ్ నాయక్, బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బెహరా, దోమల వెంకటేష్ తదితరులున్నారు.

భూ సర్వేపై విధి విధానాలు ప్రకటించాలి

ఎర్రుపాలెం: భూమి సమగ్ర సర్వే విది విధానాలను ప్రభుత్వం ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమగ్ర సర్వేపై సరైన విధానాలు లేకుండానే ప్రభుత్వం హడావుడి చేయడం సరికాదన్నారు. గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీలను ఏకపక్షంగా వేయాలనే ఆలోచన చేయడం ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, బేతు శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

ఇసుక క్వారీల ఎంపికకు అధికారుల పరిశీలన

బూర్గంపాడు: మండలంలో ఇసుక క్వారీలను ఏర్పాటు చేసేందుకు సోమవారం రెవెన్యూ, మైనింగ్‌శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మోరంపల్లి బంజర పంచాయతీలోని సోంపెల్లి, బుడ్డగూడెం గ్రామాల సమీపంలో కిన్నెరసానిలో ఇసుక క్వారీ ఏర్పాటుకు అధికారులు పరిశీలించారు. భూగర్భ జలాలు, ఇసుక లభ్యత తదితర అంశాలపై అధికారులు పరిశీలన జరిపారు. తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, మైనింగ్ ఏడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మునికోటి ప్రమీలకు ఘన సన్మానం



ప్రమీలను సన్మానిస్తున్న మహిళలు

మణుగూరురూరల్: మణుగూరు మండలానికి చెందిన మునికోటి ప్రమీలను ఆల్ ఇండియా యాదవ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా ఎంపిక చేసినందుకుగానూ సోమవారం మణుగూరులో ప్రమీలను ఘనంగా సత్కరించారు. ఒక మహిళా అభ్యర్థిని జిల్లా అధ్యక్షురాలిగా ఎంపిక చేయడం సంతోషించాల్సిన విషయం అన్నారు. యాదవుల అభ్యున్నతి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం మహిళలు పద్మ, ఉపేంద్ర, శిరీష, ఐలమ్మ, వరలక్ష్మిలు పాల్గొన్నారు.

Zone Guide

30న ఉపాధి పనుల సామాజిక తనిఖీ

మణుగూరురూరల్: ఈ నెల 30న మణుగూరు మండలంలోని మూడు పంచాయతీల్లో జరిగిన ఉపాధి పథకం పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పురుషోత్తం తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులన్నింటిపైన 11వ విడత సామాజిక తనిఖీ గ్రామస్థాయిలో ఆగస్టు 16 నుంచి 29వరకు నిర్వహించబడిందన్నారు. అదే విదంగా ఈ నెల 30న ఉదయం 10గంటలకు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవనంలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు అధికారులు, ఉపాధి సిబ్బంది హాజరు కావాలని కోరారు.

ఎస్సీ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

గుండాల: గుండాల, ఆళ్లపల్లి మండలాలకు మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ చాట్ల పద్మ, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఈఓఆర్డీ పవన్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొత్తం 31 యూనిట్లకు గానూ, 74 మంది ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. అయితే ఒరిజనల్ సర్టిఫికెట్లతో వచ్చిన అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయడం జరిగిందన్నారు. ఎంపిక త్వరలో చేస్తామన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస యాదవ్
అంశం : వారసత్వ పట్టాలు
గుండాల, తహసీల్దార్



సాక్షి: మండలంలోని చనిపోయిన రైతులను గుర్తించారా?

జవాబు: ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో 230 మంది రైతులను గుర్తించాం. వారిలో వారసత్వ పట్టాలు చేయించుకోవాలని తెలియజేస్తున్నాం

సాక్షి: ఇప్పటివరకు ఎంతమందికి పట్టాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు?

జవాబు: 83 మంది వారసత్వ పట్టాలు ప్రొసీజర్ తయారు చేశాం. త్వరలోనే పూర్తి చేసి అందిస్తాం. మిగతా వారికి కూడా పూర్తి చేస్తాం

సాక్షి: గ్రామ సభల్లో వారసత్వ దరఖాస్తులు వచ్చాయి?

జవాబు: ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో 146 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. 29 మందికి సంబంధించి అప్‌లోడ్ చేశాం

సాక్షి: బోగస్ పట్టాదారు పాస్ పుస్తకాలు ఏమైనా వచ్చాయా..?

జవాబు: కాచనపల్లి బ్యాంకులో మొత్తం పరిశీలన చేశాం. ఇంకా డీసీసీబీలో పరిశీలించాల్సి ఉంది. ఇప్పటివరకు బోగస్‌లు రాలేదు.

–గుండాల



ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే–5 ఓసీ డీ బ్లాక్ నుంచి సీహెచ్‌పీ వార్ఫ్ లోడింగ్‌కు టార్పాలిన్ లేకుండానే బొగ్గు రవాణా చేస్తున్నారు. దీంతో బొగ్గు పెళ్లలు రోడ్లపై పడుతున్నాయి. టిప్పర్‌లు వెళ్లే క్రమంలో పక్క నుంచి ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు.

పంపిన వారు: రాజు, కాకతీయనగర్, ఇల్లెందు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

ఆది నుంచీ వివాదాలే..!

హైదరాబాద్‌కు చేరిన మైనార్టీ గురుకులం రచ్చ • ఉపాధ్యాయులు–ప్రిన్సిపాల్ మధ్య ముదిరిన వైరం

ఇల్లెందు:

మైనార్టీ గురుకులం పాఠశాల వివాదం చివరికి చిలికి చిలికి గాలి వానలా మారింది. విద్యార్థులు ఆందోళన అంశం హైదరాబాద్‌కు చేరింది. ఇంటి పోరు రోడ్డెక్కిన నేపథ్యంలో వేటు ఎవరి మీద పడుతుందో వేచి చూడాల్సి ఉంది. రెండు రోజుల క్రితం పాఠశాల విద్యార్థులుప్రిన్సిపాల్ ముద్దసిర్ హుస్సేన్, వార్డెన్ ఫయాజ్‌లకు వ్యతిరేకంగా మూడు గంటల పాటు ఆందోళన చేసిన విషయం విదితమే. గురుకులాన్ని విజిలెన్సు మానిటరింగ్ విభాగం అధికారులు సందర్శించి ఇరువర్గాల నుంచి వివరాలు సేకరించి హైదరాబాద్‌లోని సెక్రెటరీ కార్యాలయానికి రిపోర్టు చేశారు.

విజిలెన్సు రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటారని ప్రచారం సాగుతుండగా ప్రిన్సిపాల్, వార్డెన్, పీడీ నజీముద్దీన్, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మిలను మైనార్టీ గురుకులం సెక్రెటరీ షఫీఉల్లా సోమవారం హైదరాబాద్‌కు పిలిపించారు. ప్రిన్సిపాల్, వార్డెన్, పీడీ, ఉపాధ్యాయురాలు ఎవరిపై వేటు పడుతుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది. చిలికి చిలికి గాలి వానలా మారిన గురుకులం వివాదం తారాస్థాయి చేరి హైదరాబాద్‌కు చేరటం ఇక్కడి క్రమశిక్షణకు అద్దంపడుతోంది.

వివాదానికి కారణం ఇదీ....

ప్రిన్సిపాల్, వార్డెన్‌ల తీరుతో విసిగి విద్యార్థులు ఈ నెల 26న పాఠశాలలో ఆందోళన చేపట్టారు. ఈ అంశం హైదరాబాద్‌కు పాకింది. పాఠశాలలో 243 మంది విద్యార్థులు ఉండగా సుమారు 20 మది విద్యార్థులకు భోజనం, గుడ్డు సరిపడ అందించటం లేదు. ఉదయం జరిగే ప్రార్థనలో 7వ తరగతి విద్యార్థి షాహీద్‌ను కాలుతో తన్నాడు. మూడు గంటల పాటు విద్యార్థులు ఆందోళన చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రిన్సి పాల్, వార్డెన్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులు(ఫైల్) (ఇన్‌సెట్) మైనార్టీ గురుకుల పాఠశాల

నాడు జరిగిన ఆందోళన ఇదీ...

బోధన, బోధనేతర సిబ్బంది పట్ల అక్కడి ప్రిన్సిపాల్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని జూన్ 20న బోధన, బోధనేతర సిబ్బంది హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ ముద్దసిర్ హుస్సేన్ కొంత కాలంగా బోధన, బోధనేతర సిబ్బంది పట్ల దురుసుగా వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని సిబ్బంది ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్పందన లేక పోవటంతో హైదబాద్‌లోని మైనార్టీ గురుకులం విభాగం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ప్రిన్సిపాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో బోధన, బోధనేతర సిబ్బంది ఆయన తీరుపై మండిపడ్డారు. విద్యార్థులను సైతం అసభ్య పదజాలంతో దూషించటం తదితర అంశాలపై ఉన్నతాధికారులకు పిర్యాదులో పేర్కొన్నారు. ఇలా ఆరంభం నుంచి వివాదాల మధ్య పాఠశాల సాగుతోంది.

న్యూస్‌బాక్స్

అక్రమ నల్లా కనెక్షన్‌ల తొలగింపు

ఇల్లెందుఅర్బన్: పట్టణంలో నల్లాల అక్రమ కనెక్షన్‌లను తొలగించే పనిలో మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఏళ్లతరబడి మున్సిపాల్టీకి రుసుం చెల్లించకుండా అక్రమార్గంలో అనేక మంది నల్లాలను పొందారు. ఏఈ అనిల్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 900లకు పైగా నల్లాల అక్రమ కనెక్షన్‌లను గుర్తించారు. వీటిల్లో 70 మేరకు తొలగించినట్లు సోమవారం ఏఈ ×సాక్షి×కి తెలిపారు. మున్సిపాల్టీకి రుసుంచెల్లించి అధికారంగా నల్లా అనుమతి పొందాలని ఆయన సూచించారు. నెల రోజుల పాటు సర్వే కొనసాగనుందని తెలిపారు.



కనెక్షన్ తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సెల్ఫ్ మేనేజ్‌మెంట్ వర్కర్లను ఆదుకోండి

ఇల్లెందు: పదిహేను ఏళ్లుగా పట్టణంలోని వివిధ సెల్ఫ్ మేనేజ్‌మెంటు హాస్టళ్లల్లో పని చేస్తున్న వర్కర్‌లను తొలిగించి ఇతరులను నియమిస్తారని తమకు సమాచారం అందిందని, అలా జరిగితే తాము రోడ్డున పడుతామని వర్కర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఐటీడీఏలో ఏపీఓ భీంరావు, డీడీ సీహెచ్ రామ్మూర్తిలను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు భవనాల్లో హాస్టళ్లు కొనసాగిన సందర్భాల్లో నీరు, కట్టెలకు ఇబ్బందులు ఎదుర్కొని పని చేశామని, గిరిజన పిల్లలకు అండగా నిలబడ్డామని ఇప్పుడు తమను తొలిగిస్తే దిక్కెవరని వర్కర్‌లు పద్మ, సరోజిని, రమణమ్మ, అంజమ్మ, ఈసం వెంకటమ్మలు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వరూప, సుధ, విజయ, శైలజ, దీప, బీజేపీ నేతలు ఈసం నర్సింహారావు, కుంజ్జా ధర్మా తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సాంబారు ఇలాగేనా ఉండేది..

- మధ్యాహ్న భోజనం సిబ్బందిపై జీఎం ఆగ్రహం

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ సోమవారం పరిశీలించారు. సాంబారు నీళ్లను తలపించే విధంగా ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం పెట్టాలని మండిపడ్డారు. వంటగది పరిసర ప్రాంతంలో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భోజనం సరిగ్గా ఉందో లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను అమలులో నిర్లక్ష్యం చేయొద్దని సిబ్బందిని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల సమయపాలన పాటిస్తున్నారా?లేదా అనే అంశంపై వారి హాజరు పట్టికను జీఎం పరిశీలించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయులను హెచ్చరించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని హెచ్‌ఎం నిర్మలారాణికి సూచించారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న జీఎం లక్ష్మీనారాయణ

వేతనాలను తక్షణమే విడుదల చేయాలి

ఇల్లెందురూరల్: వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సోమవారం సాక్షరభారత్ ఉద్యోగులు తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీఓ కనకదుర్గకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ మండల కో–ఆర్డినేటర్ గంగాధర రవి మాట్లాడుతూ సాక్షరభారత్‌లో పనిచేస్తున్న గ్రామ సమన్వయకర్త(వీఓసీ)లకు జీతాలు 11 నెలలుగా, మండల కో–ఆర్డినేటర్‌లకు ఆరు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీఓసీలు పి.వీరస్వామి, వై.రేణుక, రాజు, స్వాతి, క్రిష్ణకుమారి, మాధవి, సృజన, స్వర్ణమ్మలు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

విద్యుత్ ఉద్యమ అమరులు చిరస్మరణీయులు

ఇల్లెందు: విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఆందోళన చేసిన వారిపై కాల్పులు జరిపి ఇద్దరి మృతికి ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం కారణమైందని సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు అబ్దుల్‌నబీ, ఆలేటి కిరణ్‌లు పేర్కొన్నారు.

ఆ పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమర వీరులను స్మరిస్తూ నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో టీ.కృష్ణ, శ్రీనివాస్, మోహన్‌రావు, భిక్షపతి, వీరయ్య, సర్వయ్య, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్


డ్రెయినేజీల్లో చెత్తను తొలగించాలి



పట్టణంలోని మూడవ వార్డు డ్రెయినేజీల్లో చెత్త, చెదారాన్ని తొలగించడంలేదు. వీటిని శుభ్రపర్చకపోవడంతో దోమలు విపరితంగా పెరిగిపోయాయి. దోమ కాటుకు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి డ్రెయినేజీలను శుభ్రపర్చాలి

- రమేష్, 3వ వార్డు, ఇల్లెందు

జిమ్ ఏర్పాటు చేయాలి



స్థానిక 24 ఏరియా సింగరేణి గ్రౌండ్‌లో యాజమాన్యం జిమ్ ఏర్పాటు చేయాలి. గ్రౌండ్‌కు నిత్యం వందల మంది క్రీడాకారులు, కార్మికులు, మహిళలు, యువతులు వాకింగ్, రన్నింగ్ చేసేందుకు వస్తున్నారు. వ్యాయమం చేద్దామనుకుంటే జిమ్ లేకపోవడంతో నిరుత్సాహ పడుతున్నారు. యాజమాన్యం స్పందించి గ్రౌండ్‌లో జిమ్ ఏర్పాటు చేయాలి

- శివ, 24 కాలనీ, ఇల్లెందు



వెండితెర



తెలుగు

అర్జున్ రెడ్డి : శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

ఆనందో బ్రహ్మ : కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానకి నాయక : లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

తాగునీటి వృథాను అరికట్టరూ..

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని రైటర్‌బస్తీలో గల మున్సిపల్ తాగునీటి పైపులైన్‌కు ఏర్పాటు చేసిన ఎయిర్ వాల్వ్ ద్వారా నీరు వృథాగా పోతుంది. ఇల్లెందులపాడు చెరువు నుంచి స్థానిక ఫిల్టర్‌బెడ్‌కు తాగునీటి సరఫరా కోసం పైపులైన్‌ల నుంచి గాలి బయటకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వాల్వ్ ద్వారా గాలితో పాటుగా నీరు రోజుల తరబడి వృథాగా పోతూ పక్కన ఉన్న డ్రెయినేజీలో కలుస్తోంది.
ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలి.



వాల్వ్ ద్వారా వృథాగా పోతున్న తాగునీరు

తారు పరిశ్రమ మాకొద్దు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

టేకులపల్లి: ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే తారు పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని బేతంపూడి పంచాతీ వెంకట్యాతండా గ్రామస్తులు తహసీల్దార్ సరికొండ అంజం రాజుని సోమవారం కలిసి వినతిప్రతం అందజేశారు. నివాసాల సమీపంలో విషపూరితమైన తారు పరిశ్రమ ఏర్పాటు చేస్తుండటం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్‌పతి, హుస్సేన్, లచ్చిరాం, భద్రు, సేవ్లా, శ్రీను, రాంజీ, కిషన్, బాలకృష్ణ, రాంకోటి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి

ఇల్లెందుఅర్బన్: విద్యార్థి సంఘాల నేతల పట్ల దురుసుగా ప్రవర్తించి అవమానించిన టీటీడబ్ల్యూ ఆర్‌జేసీ ప్రిన్సిపాల్ రత్నాకర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, నేతలు హరికృష్ణ, పృథ్వీ, హరీష్, సాంబలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు సాగర్, నరేందర్, మౌనిక, ఎట్టి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత టైలరింగ్ శిక్షణ

ఇల్లెందుఅర్బన్: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పట్టణంలోని వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ సోమవారం ముగిసింది. 20 మంది మహిళలకు 40 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అర్వపల్లి విజయ, లక్ష్మీ పర్యవేక్షణలో శిక్షణ విజయవంతంగా ముగిసింది.



టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

స్వచ్ఛత అందరి బాధ్యత

ఏరియా జీఎం లక్ష్మీనారాయణ



కేటీసీలో స్వచ్ఛ పక్వాడ ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం, పీవో అధికారులు

టేకులపల్లి: స్వచ్ఛత అందరి బాధ్యత అని ఇల్లెందు ఏరియా జీఎం కె.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం కోయగూడెం ఓపెన్‌కాస్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ పరిశుభ్రత పక్షోత్సవంలో భాగంగా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఆవరణంతా శుభ్రం చేశారు. వ్యక్తిగత, పరిసరాలు, పని ప్రదేశాలు, కార్మిక వాడల్లో స్వచ్ఛత సాధించడంలో సింగరేణి ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం అందరిచేత స్వచ్ఛ పక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీఓ వేణుగోపాల్, ఎస్ఓ జాకీర్, వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్, అధికారులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సింగరేణి కృషి

టేకులపల్లి: సింగరేణి కేటీసీ ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాలు, విద్యాభివృద్ధికి సింగరేణి కృషి చేస్తుందని ఇల్లెందు ఏరియా జీఎం కె.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సింగరేణి సేవాసమతి ఆధ్వర్యంలో సోమవారం కిష్టారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కంపాస్, పెన్నులు అందజేశారు. ఆ కార్యక్రమంలో సర్పంచ్ వీసం శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ జబ్బ విజయలక్ష్మి, పీఓ వేణుగోపాల్, ఎస్ఓ జాకీర్, అధికారులు పొట్టయ్య, విశ్రాంత్, నాయక్, సేవా సమతి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైతు కమిటీలు ప్రభుత్వానికి అండగా ఉండాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్

టేకులపల్లి: రైతు కమిటీలు, రైతులు ప్రభుత్వానికి అండగా ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్ పిలుపునిచ్చారు. సోమవారం టీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ రైతు కమిటీలు, ఇతర ప్రజా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో మరిన్ని రైతు కమిటీలు నియమించి వాటిని బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పూనెం సురేందర్, భట్టు శివ, ఎంపీటీసీ విజయలక్ష్మి, సైదులు, హేమ్లా, తావుర్యా, దాదు, కృష్ణ, మంగీలాల్, భద్రు, పాపా తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథులు

టేకులపల్లి: నాలుగో రోజు వినాయక చవితి వేడుకలు మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మండల కేంద్రంలోని బోడు క్రాస్ రోడ్డు, బస్టాండ్ సెంటర్లతో పాటు అన్ని ప్రాంతాల్లోని వినాయక మంటపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం బస్టాండ్ సెంటర్‌లోని వినాయక మండపంలో ఘనంగా కలశ పూజ చేశారు. అదేవిధంగా కోయగూడెం ఓపెన్ కాస్టులో కొలువుదీరిన గణనాథుడు నాలుగు రోజులుగా పూజలందుకుంటున్నాడు. కాంట్రాక్టు కార్మికులు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు ప్రతి రోజూ పూజలు చేస్తున్నారు. మండపాల్లో సందడి వాతావరణం నెలకొంది. సింగరేణి కాలనీలోనూ అధికారులు, కార్మికులు ప్రతి రోజూ పూజలు నిర్వహిస్తూ తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు.



బస్టాండ్ సెంటర్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న దృశ్యం

Zone Guide

ఏబీవైఎస్ జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి యాదవ్



యాదగిరి యాదవ్

ఇల్లెందుఅర్బన్: ఉద్యోగుల సంఘం (అఖిల భారత యాదవ సంఘం అనుబంధం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఇల్లెందుకు చెందిన సింగరేణి ఉద్యోగి గుగుళ్ల యాదగిరి యాదవ్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం కొడగాని పరమేష్‌యాదవ్ నుంచి నియామక పత్రం అందినట్లు యాదగిరి యాదవ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్యాం

ఇల్లెందు: తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల శ్యాంను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం శ్యాంకు నియామకపు పత్రాన్ని అందజేశారు. జిల్లాలో టీఎంజేఏసీని బలోపేతం చేయాలని సూచిం చారు. శ్యాంకు పదవీ రావటంపట్ల జిల్లా నాయకులు మోదుగు ప్రభాకర్, ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు పి.ప్రసాద్, వినాయకరావు హర్షం వ్యక్తం చేశారు.

మండలంలో భారీ వర్షం



పాఠశాల ఆవరణలో చేరిన వర్షపు నీరు


టేకులపల్లి: మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో సోమవారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. మండలంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు పాఠశాల ఆవరణలు జలాశయాలుగా మారాయి. డ్రెయినేజీలు లేకపోవడంతో వరద నీరు, మురుగు నీరు రోడ్లపైనే పారింది. పాఠశాలల్లో బురదతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు.

సీపీఎస్ రద్దుకు సెర్ప్ ఉద్యోగుల సంఘం మద్దతు

ఇల్లెందురూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్)ను రద్దు చేయాలని 30న, సెప్టెంబర్ 1 తేదీన ఉద్యోగ సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు తెలంగాణ ఐకేపీ సెర్ప్ ఉద్యోగుల సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కె.దుర్గరావు సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం రాష్ట్ర నాయకుల ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్క ఉద్యోగి మద్దతు తెలపాలని ఆయన కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా ఈపీఎఫ్ స్థానంలో జనరల్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనన్నారు.

తెలుగు భాష మధురమైన అమృతభాండం. మాట్లాడేందుకు ఎంతో సరళంగా ఉంటుంది. 2008లో కేంద్ర ప్రభుత్వం మన భాషకు ప్రాచీన హోదా కల్పించింది. ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు 15వ స్థానంలో ఉండగా, దేశంలో మూడో స్థానంలో ఉంది. తెలుగు భాషకు మూలం సంస్కృతం. మన భాష దాదాపు 70 శాతం వరకు సంస్కృతాన్ని పోలి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 74 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

- అమృత భాండం...అచ్చ తెలుగు..!
- మన భాషను కాపాడుకుందాం
- నేడు తెలుగు భాషా దినోత్సవం



తేనెలొలికేభాష...
తెలుగు.!
అమ్మదనం నిండిన
కమ్మనైనభాష...
తెలుగు..!
యాబది ఆరు అక్షరాల
రత్నమాల...తెలుగు...!
ఏదేశమేగినా
నీ ఆత్మబంధువు.....
తెలుగే..!!

అమ్మ–నాన్న, పెద్దమ్మ–పెద
నాన్న, అమ్మమ్మ–తాతయ్య..
అచ్చ తెలుగు పిలుపులు..
ఆత్మీయత, అనురాగాలకు
ప్రతీకలు. మరే భాషలోనూ ఆ
మాధుర్యం దొరకదు. అందుకే
మనం అచ్చ తెలుగులోనే
మాట్లాడుదాం.మన పిల్లల్ని
మాట్లాడిద్దాం.

తెలుగు భాష చిహ్నాలు



మమకారం చూపాలి

పుట్టుకతో వచ్చిన తెలుగు భాష. భావ వ్యక్తీకరణకు ఎంతైనా అవసరం. తెలుగు మాట్లాడే మనందరం తెలుగుపై మమకారం పెంచుకోవాలి. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు తెలుగు విశిష్టతను వివరించాలి. తెలుగు భాష చరిత్రను పిల్లలకు తెలియజెప్పాలి. తెలుగు పట్ల మమకారం పెంచాలి.

–బి.రాజు, ఉపాధ్యాయుడు



తెలుగు భాషను కాపాడుకుందాం

అన్ని భాషల కంటే తియ్యనైనది తెలుగు భాష. కానీ మన భాషను నిర్లక్ష్యం చేస్తున్నాం. ఇప్పటికైనా మాతృ భాషను పరిరక్షించుకునేందుకు సంసిద్ధులవుదాం. ఇంగ్లిష్ భాష మోజులో మన భాషను మరిపోయి విష సంస్కృతికి తెర లేపుతున్నాం. తెలుగు భాషలోని కమ్మదనాన్ని తరతరాలకు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

–ఎస్: చంద్రమోహనాచారి, తెలుగు భాషా పండితులు

మాతృభాష మాధుర్యమెంతో...

చుంచుపల్లి: క్రీస్తు పూర్వ ఐతరేయ బ్రాహ్మణంలో జాతి పరంగా ఈ తెలుగును ఉపయోగించారు. తెలుగును మొదట తెనుగుగా పిలిచేవారు. అది తర్వాత రూపాంతరం చెంది తెలుగుగా మారింది. ఆంధ్రదేశంలో క్రీస్తుపూర్వం 7వ శతాబ్దం నుంచే అచ్చ తెలుగు గ్రంథాలు అందుబాటులోకి వచ్చాయి. నన్నయ్య కాలం నుంచి తెలుగులో ఇంకా ఎక్కువ రచనలు వచ్చాయి. తెలుగు భాష శాతవాహనుల కాలంలో, ఇక్ష్వాకుల కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిందని చెపుతారు.

ప్రమాదపుటంచుల్లో తెలుగు భాష

ప్రపంచంలో లిపి ఉన్న భాషలు దాదాపు 700 వరకు ఉన్నాయి. అందులో 300 వరకు మాతృభాషలు కనుమరుగయ్యాయి. ఇంకా 200 భాషలు ప్రమాదపుటంచుల్లో ఉన్నాయి. అందులో మన తెలుగు భాష కూడా ఉంది. ఈ తరుణంలో మనం మన భాషను నిర్లక్ష్యం చేస్తే భాషను దూరం చేసుకుని భాష ద్రోహులుగా మిగిలిపోతాం. అందుకే మనమందరం తెలుగులోనే మాట్లాడుదాం. తెలుగును కాపాడుకుందాం. మన ముందు తరాలవారికి తెలుగు గురించి తెలియపరుద్దాం.

పిల్లలోల్ ఆసక్తి పెంపొందించాలి

ప్రస్తుతం పదోతరగతి ఇంగ్లిష్ మీడియం పిల్లలు కనీసం ఒక్క వాక్యం కూడా తెలుగులో తప్పులు లేకుండా రాయలేకపోతున్నారు. మనం మన పిల్లలను మమ్మీ–డాడీ అనే సంస్కృతి నుంచి అమ్మా–నాన్న అనే సంప్రదాయాల వైపునకు మరల్చాలి. తెలుగు సాహిత్యాన్ని చదవాలి. పిల్లలతో చదివించాలి.

తెలుగు సాహిత్యంలో 'సిద్ధారం' సుగంధాలు



వేమన, దాశరథి శతావధాన అవార్డులు అందుకుంటున్న చిన్నారులు





ప్రశంస పత్రాలతో చిలకా రాహుల్, జి. యామినిశ్రీ

సత్తుపల్లిరూరల్: కథ, కవిత, గేయం, పద్యం, నవల.. ఇలా తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. పద్య సాహిత్యంలో శతక సాహిత్యం ఒక భాగం. శతక పద్యాలను కంఠస్థం చేస్తే పిల్లలలో జ్ఞాపక శక్తి పెరుగుతుంది. రాయగా ర్ఛాయగా లేఖనంలో తప్పులు సవరించుకుంటారు. విద్యార్థులకు చక్కని దస్తూరి అలవడుతుంది. శతక పద్యాలు నేర్చుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాలున్నాయి. సత్తుపల్లి మండలంలోని సిద్ధారం యూపీఎస్ విద్యార్థులు ఐదేళ్లుగా మాతృభాషకు వన్నెలద్దుతున్నారు. అవధాన ప్రక్రియలు నిర్వహిస్తూ ఆరుసార్లు రికార్డులు సృష్టించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యారు.

- తోటకూర భవాని, తోటకూర విజయలక్ష్మి దాశరథి శతకాన్ని సంపూర్ణంగా నేర్చుకున్నారు. 100 మంది విద్యార్థులు పృచ్ఛకులుగా ఉన్నారు.
- గొల్లమూడి నాగవంశి, చింతకాయల శ్రీలత వేమన శతకంలోని 100 పద్యాలు కంఠస్తం చేశారు. 100 మంది విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ పద్యధారణ శతావధానాన్ని నిర్వహించి రికార్డు సాధించారు.
- చిలకా రాహుల్ వేమన శతకంలో 100 పద్యాలు కంఠస్తం చేసి 8 నిమిషాలలో అప్పగించారు. అప్పటి వరకు ఉన్న 12 నిమిషాల రికార్డును అధిగమించి తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు.
- గొల్లమూడి నాగవంశి వేమన శతకం, సుమతి శతకం, కృష్ణశతకం, దాశరథి శతకం, కుసుమశతకం.. ఐదు శతకాలలో 505 పద్యాలు ధారణ చేసి వరుసగా అప్పగించాడు. పద్య పఠనంలో ఇది ఒక రికార్డు.
- చింతకాలయ శ్రీలత తాత చెప్పిన కథలు పుస్తకంలోని 50 కథలు, 50 పద్యాలు కంఠస్తం చేసి 8 మంది పృచ్ఛకులతో పద్య కథావధానం చేసింది. ఇదొక నూతన ప్రక్రియ.



వేమన శతక పఠనం అవార్డుతో యామినిశ్రీ

మాతృభాషకు చిన్నారుల నీరాజనం



మాతృభాషల్లో ఈ సిద్ధారం యూపీఎస్ చిన్నారులు ఎంతో ప్రతిభ చూపుతున్నారు. శతక పద్యాలతో ఆరు సార్లు తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించడమంటే మామూలు విషయం కాదు.

–బి.రాములు, ఎంఈఓ, సత్తుపల్లి

పఠన లేఖన నైపుణ్యాలు సాధించారు



శతక పద్యాలు చదవడం, రాయడం ద్వారా మాతృ భాషలో వీరు చక్కని పఠన, లేఖన నైపుణ్యాలు సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన సిద్ధారం యూపీఎస్ హెచ్ఎం బి.మధుసూదన్‌రాజు, మాదిరాజు మాలతి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనీయులు.

–ఎస్.రాజేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం, సత్తుపల్లి

- గద్దల యామినిశ్రీ వేమన శతకంలోని 100 పద్యాలు కంఠస్తం చేసింది. చివరి పద్యం చివరి వాక్యంతో ప్రారంభించి మొదటి పద్యం మొదటి వాక్యం వరకు వెనుక నుంచి చివరు వరకు 400 వాక్యాలు అప్పగించింది. 8 ఏళ్ల వయసుగల యామినిశ్రీ పద్య పఠనంలో వినూత్న రికార్డు సాధించింది. పలువురి భాషా పండితులు ప్రశంసలు పొందింది.

క్రీడాజ్యోతులు

నేడు అంతర్జాతీయ ఆటల దినోత్సవం

క్రీడాకారులు ఉమ్మడి జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలు దాటిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకాలు సాధిస్తున్నారు. బ్యాడ్మింటన్, సిమ్మింగ్, బాక్సింగ్, కరాటే పోటీ ఏదైనా.. సత్తా చాటుతున్నారు. ప్రథములుగా నిలుస్తున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల నుంచి దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతున్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఫణీంద్ర ప్రతిభ



మధిర: మధిర పట్టణానికి చెందిన ఫణీంద్ర అండర్–14, అండర్–16 విభాగాల్లో అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాడు. 2012–13లో అండర్–14 విభాగంలో కరీంనగర్‌లో జరిగిన 100మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు. వరంగల్‌లో జరిగిన షాట్‌పుట్ విభాగంలో బంగారుపతకం కైవశం చేసుకున్నాడు. మధిరలో జరిగిన మొట్టమొదటి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో క్రీడల విభాగంలో ప్రభుత్వం నుంచి రూ.10,116 నగదు ప్రోత్సాహకం, ప్రశంసపత్రం అందుకున్నాడు.



సాధించిన గోల్డ్ మెడల్స్‌తో హనుమంతరావు

పరుగుల వీరుడు.. హనుమంతుడు

కొత్తగూడెంటౌన్: పరుగుపందెం పోటీలు ఎక్కడ నిర్వహిస్తే అక్కడ హనుమంతుడుంటాడు. పతకం పట్టుకెళ్తాడు. రుద్రంపూర్(కొత్తగూడెం)కు చెందిన బి హనుమంతరావు 13సార్లు జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించాడు. పలువురి ప్రశంసలు పొందాడు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో ఓఎస్‌డీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అంతర్జాతీయస్థాయిలో పతకం సాధించడమే తన లక్ష్యమని పేర్కొంటున్నాడు. 2002, 2003, 2005, 2006, 2017 సంవత్సరాల్లో అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. 2005లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్–19 విభాగంలో పుణేలో జరిగిన 4,400 మీటర్ల పరుగు పందెంలో 2వ స్థానంలో నిలిచాడు.

స్విమ్మింగ్ ధనుష్



పుణేలో జరిగిన ఈత పోటీల్లో పాల్గొన్న ధనుష్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ముదిగొండ మండలం మాధారం గ్రామానికి చెందిన మోర్తాల ధనుష్‌రెడ్డి ఈత పోటీల్లో జాతీయస్థాయిలో జిల్లా ఖ్యాతి చాటుతున్నాడు. రెండు నెలల క్రితం ఖమ్మంలో నిర్వహించిన ఈత పోటీల్లో పాలేరు నుంచి ఖమ్మం వరకు 45 కిలో మీటర్లు ఏడున్నర గంటల్లోనే చేరుకుని ఆసియా ఖండంలోనే ప్రథముడిగా నిలిచాడు. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో జరిగిన 100మీటర్ల ఫ్రీస్టైల్ నెగ్గి మరో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. గతంలో జూనియర్, సబ్‌జూనియర్ పోటీల్లో 200 మీటర్లు, 50మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. ఈఏడాది వచ్చే సెప్టెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ప్రస్తుతం ధనుష్ హైదరాబాద్‌లోని ఓ ప్రవేట్ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు.

'స్వర్ణ' గిరిపుత్రుడు.. శివప్రసాదరాజు



పతకాలతో శివప్రసాదరాజు

మణుగూరురూరల్: మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన గిరిపుత్రుడు జె. శివప్రసాదరాజు స్థానికంగా ఒక దుకాణంలో పనిచేస్తూ జాతీయస్థాయిలో స్వర్ణం సాధించాడు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పోల్ వాల్ట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కానీ అక్కడకు వెళ్లే ఆర్థిక స్థోమత లేక అంతర్జాతీయస్థాయిలో తన ప్రతిభ చాటుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నాడు. జాతీయస్థాయిలో ప్రతిభ చాటేందుకు స్థానిక ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సహకరించిందని తెలిపాడు.

స్వర్ణపతక దారి సుధాకర్..



సీహెచ్ సుధాకర్

పరుగుపందెంలో 11 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య పతకాలు

ఖమ్మంస్పోర్ట్స్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం వడ్డేగూడేనికి చెందిన సీహెచ్ సుధాకర్ పరుగు పందెంలో 19 పతకాలు సాధించాడు. 11 స్వర్ణ పతకాలు, 4 రజత, 4 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. సుధాకర్ డిగ్రీ ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో పూర్తి చేశాడు. ఇప్పటివరకు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించగా దాదాపు 40 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి 19 పతకాలు తీసుకొచ్చాడు. 2016లో కోయంబత్తుర్‌లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రంనుంచి ప్రాతినిధ్యం వహించిన సీహెచ్. సుధాకర్ అండర్–20విభాగంలో 100 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం, 4''100 రిలేలో కాంస్య పతకం దక్కించుకున్నాడు. తమిళనాడురాష్ట్రం కోయబత్తురులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాపియన్‌షిప్‌లో 100 మీటర్లు పరుగులో స్వర్ణ పతకం దక్కించుకొవడమే కాకుండా ఉత్తమ టైమింగ్ చేయడం విశేషం. 2017లో జూలైలో భువనేశ్వర్‌లో జరిగిన ఆసియాన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి 4''100 రిలేలో పాల్గొన్నాడు. 2013 నుంచి సుధాకర్ విజయప్రస్థానంలో పతకాల పరంపర కొనసాగుతూనే ఉంది.

బ్యాడ్మింటన్ ఆణిముత్యం పవన్‌కృష్ణ

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి పవన్‌కృష్ణ బ్యాడ్మింటన్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడు. అండర్–15, 17 కేటగిరీల్లో ఎన్నో మైలురాళ్లు దాటాడు. 2016లో బిహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. 2016 డిసెంబర్‌లో కర్నాటక రాష్ట్రం ఉడిపిలో జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. 2015లో జమ్ము కాశ్మీర్‌లో జరిగిన జాతీస్థాయి పాఠశాలల అండర్–14 విభాగంలో సింగిల్స్‌లో స్వర్ణ పతకం సాధించాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న టి. పవన్‌కృష్ణ హైదరాబాద్‌లోని గోపిచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. తన తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఈస్థాయికి ఎదిగినట్లు పవన్‌కృష్ణ తెలిపారు.



టి.పవన్‌కృష్ణ